**F9002023:** For a bright, attractive lady, 34 yrs. PR/US, innocently divorced within days, from Brahmin Professionals.
Please call (201) 539-6504.
**F9002033:** For a bright, attractive MD, 27 yrs., 5'2", living in India, from US PR/CT Engr./Dr (601) 992-0484
Pl. Call: Mrs. Rao ~~(504) 392-3396~~

************************************

Matrimonial Enquiries & Info.
TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

************************************

PR=Permanent Resident
CT=Citizen of US

---

ప్రాంతం గౌరవం కూడా మీరు నిలుపుకోలేపోయారంటే అది మా మూర్ఖత్వం. మాకు ప్రత్యేకంగా డైవోర్సు కావాలంటే కోర్టుకెళ్ళినా మాకేం పరవా లేదు. అందువల్ల మన మెలాగూ కలం.

"మన మార్గాలు విభిన్నమైనప్పుడు విడిపోవడం ఇద్దరికీ శ్రేయస్కరం.

"సమాంతర రేఖలుగా ఉండటం మాకు పూర్తిగా అయిష్టం."

"మీ పెద్దవాళ్ళకేం జవాబు చెప్తారు?"

"మా వాళ్ళ గురించి మీకెందుకు బాధ? ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో, ఎప్పుడు చెప్పాలో వాళ్ళకు స్పష్టంగా తెలుసు.

"ఇంకో గంటలో జాక్ వస్తాడు.

మేము వెళ్ళిపోతాము. మాకు సంబంధించిన వస్తువులన్నీ తీసుకున్నాము.

మనం గడిపిన ఈ మూడేళ్ళ వైవాహిక జీవితం ఓ నాటకంగా రాసిస్తాను."

ఒళ్ళు మండింది శ్రీకాంత్‌కి.

"[illegible] సంగతి నీకు తెలిస్తే యిట్లా అనవ్. రెండు మూడేళ్ళలో ఆ జాక్‌గాడికి నీ మీద మోజు తీరిపోతుంది. అప్పుడు పరుగెత్తుకుంటూ నా దగ్గరికి వస్తే నరకం కావ్యం."

"ఎక్కవలసిన ఫ్లైట్ వెళ్ళిపోయిందంటారు! అంతేగా! ఆ విమానం నన్ను గమ్యం చేర్చలేదని, దానికంటూ శక్తి లేదని తెలిసి తెలిసి ఆ ఫ్లైట్ కోసం పరుగులెత్తేటంత అవివేకిని కాను. ఆ విషయం మీకూ బాగా తెలుసు. అందుకే నా సమస్యను నేనే పరిష్కరించుకున్నాను. నా మార్గాన్ని నేను ఎన్నుకున్నాను."

దృఢ చిత్తంతో, కించిత్ గర్వంగా, మరింత ఆత్మస్థైర్యంగా పలికింది చిత్ర.

అలా గంటసేపూ వాగ్వివాదాలు జరుగుతూనే వున్నాయి.

జాక్ తను వచ్చినట్టు సూచనగా క్రింద నించి బజర్ నొక్కాడు.

"ప్లీజ్ కమ్ ఇన్" అరిచింది చిత్ర.

అరడుగుల అందగాడు జాక్‌ని చూసి నిర్ఘాంత పోయాడు శ్రీకాంత్. సామాన్యంగా వున్న చిత్ర ముందు జాక్ అందం మరీ కొట్టొచ్చినట్టు కనిపించింది అతనికి.

చిన్నారి చిత్ర చెయ్యిని ముద్దు పెట్టుకున్నాడు జాక్.

అసూయతో చిరాగ్గా చూస్తూ నిలబడ్డాడు శ్రీకాంత్.

"వెళ్తాం" అంది చిత్ర.

షేక్ హాండిచ్చాడు జాక్.

వాళ్ళిద్దరూ ఒకరి చేతిని పెనవేసుకుని నవ్వుతూ అడుగులో అడుగు వేసుకుంటూ ఒకే లయలో నడచి వెళ్తుంటే ఆ ప్రేమజంట వెళ్ళిన వైపే చూస్తూ తలుపు వేసుకోవడం కూడా మరిచిపోయాడు శ్రీకాంత్.

●

# జీవిత పంజరం

- విజయశ్రీ

అరవై మైళ్ళ వేగంతో తను ఈ మధ్యనే కొత్తగా కొనుక్కున్న మెర్సిడెస్ డ్రైవ్ చేసుకుంటూ వెడుతోంది రాధ. ట్రాఫిక్ సాఫీగా నడుస్తోంది. ఎయిర్‌పోర్ట్‌కి ఇంకో పావుగంటలో చేరుతుంది. కుమార్ కాన్ఫరెన్సు నుంచి తిరిగి వస్తున్నాడు. తను టెర్మినలు బయటకు వచ్చి కర్బు దగ్గిర నిలబడి వుంటానని రాత్రి పిలిచి చెప్పాడు.

జరిగిన జీవిత సంఘటనలని సందర్శించుకుంటూ మనస్సు ఆలోచనల్లో మునిగిపోయింది. పాత సమస్యలన్నీ ఒక్కసారి పరుగెత్తుకు వచ్చాయి. "మేమింకా బతికే ఉన్నాం, మా పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాం" అంటూ మనోఫలకంపై సినిమా బొమ్మల్లా కదులుతూ సాగిపోతున్నాయి.

పెళ్ళికి ముందు తనని కలవరపరచిన ఆలోచనలన్నీ మళ్ళీ జ్ఞప్తికి వచ్చాయి. భవిష్యత్తు ఎలా ఉంటుందోనన్న అనుమానమే తనని తరిమేది అస్తమానూ ఆరోజుల్లో. అమ్మానాన్నలు ఎంతో ఆప్యాయంగా అన్ని సౌకర్యాలతో పెంచినా, తీరని కోరికలతో గడుపుతున్న ఆ జీవిత పంజరం నుంచి బయటపడే అవకాశం వస్తుందన్న ఆశమాత్రమే కొంచెం ధైర్యం ఇచ్చేది. ఎవరితో పెళ్ళి జరుగుతుందో, ఎవరితో కలిసి జీవించాలో అనే ఆలోచనలు వచ్చినా మనస్సుని మరొకవైపు మళ్ళించేది.

కుమార్‌తో పెళ్ళి తన జీవితంలో తెచ్చిన మార్పులు తను కలలో కూడా ఊహించలేదు. అమ్మానాన్నలని వదిలిపెట్టడమే కాదు, పరాయిదేశం కూడా వచ్చేసింది. పాత స్నేహాలు, బంధుత్వాలు ఉత్తరాలలో మాత్రమే మిగిలిపోయాయి. అమెరికా వచ్చిన మొదటిరోజుల్లో 'ఈ ప్రపంచం కూడా ఇదివరకటిలాగే పంజరంలాగ ఉంటుందేమోనని' భయం వేసేది. చుట్టూ ఉన్న అపరిచితమయిన సంఘమే కాకుండా తన భర్త మనస్తత్వం కూడా తన జీవితానికి పరిధులు కట్టివచ్చు కదా!

ఇంకో రెండు మైళ్ళ దూరంలో ఎయిర్‌పోర్ట్ వస్తుందని ట్రాఫిక్ సైనులు హెచ్చరించాయి. ఆలోచనలని ఆపకుండా, మనస్సు తన ఆటోమాటిక్ పైలట్‌తో కారుని పక్కలేనులోకి మళ్ళించి స్పీడు తగ్గించింది.

నిన్న మొన్న చాలా హడావిడిగా గడిచిపోయింది. కుమార్ ఊళ్ళో లేడని అనిపించనేలేదు. అతను కాన్ఫరెన్సుకి వెళ్ళిన రోజునే మాధవికి పెళ్ళయింది. రాధకి మాధవికి మధ్య పది సంవత్సరాలు తేడా ఉన్నా వాళ్ళిద్దరి మధ్య ఏదో అనిర్వచనీయమయిన స్నేహం పెరిగింది. కుమార్‌కి మాధవి తల్లిదండ్రులు వెంకటరావు, సుశీల చాలకాలం నుంచి తెలుసు - అంటే తను రాధని పెళ్ళి చేసుకోక పూర్వం నుంచీ. కుమారంకులంటూ మాధవి కుమార్‌ని చనువుగా పిలుస్తుంది. పెళ్ళి టైముకి తను ఊళ్ళో లేకుండా వెళ్ళవలసి వచ్చిందని చాల డిసప్పాయింట్ అయ్యాడు కుమార్. మాధవి పదిసార్లు అడిగింది: "ట్రిప్ మానెయ్యటానికి వీలుకాదా?" అని. "గత రెండు సంవత్సరాలనుంచి తను కష్టపడి పనిచేస్తున్న పరిశోధనా ఫలితాలన్నీ రిపోర్ట్ చేస్తానని ఆరు నెలల క్రితమే ఒప్పుకున్నాను, ఈ బాధ్యత తప్పించుకోవటానికి కుదరదు" అని కుమార్ ఎక్స్‌ప్లెయిను చేశాడు మాధవికి.

కారు టెర్మినలు ప్రవేశించింది. నెమ్మదిగా నడుస్తోంది. పక్కనుంచి ఎవరో గట్టిగా హార్న్ చెయ్యటంతో ఉలిక్కిపడింది రాధ. తన మనస్సుని వెంటనే స్వాధీనం చేసుకుంది. జ్ఞానేంద్రియ కర్మేంద్రియ సర్వస్వం వెంటనే కారుని పూర్తిశ్రద్ధతో బేగేజి ఏరియాకి నడిపించాయి. ఎదురుగుండా కర్బు దగ్గిర నిలబడి ఉన్నాడు కుమార్. చేతిలో బ్రీఫ్‌కేసు, పక్కనే నేలమీద సూట్‌కేసు. త్రీపీస్ సూటు. గిరజాల జుట్టు నుదురు మీద ఎగురుతోంది. చక్కని చామనఛాయ. చారెడు కళ్ళు. ఎందరి లేత హృదయాలలో అవి మెరుపు తీగలని పరుగెత్తించాయో. పెళ్ళయినప్పుడు రాధ తండ్రి తన స్నేహితుడొకాయనతో "ఎంతో అదృష్టవంతురాలు కాబట్టే ఈ సంబంధం కుదిరింది" అని అన్న మాటలు రాధకి ఇంకా జ్ఞాపకం ఉన్నాయి. తనకు వచ్చిన అదృష్టం ఏమిటో ఆనాడు తెలియకపోయినా ఈనాడు పది పేజీల వ్యాసం వ్రాయగలదు దానిమీద.

కుమార్ తనకిచ్చిన స్వతంత్రం ఎన్నివిధాల తలుచుకున్నా తనకొక కొత్త జన్మ ఎత్తినట్లే అనిపిస్తుంది. అనేక రకాలుగా తన జీవితంలో మార్పులు వచ్చాయి. ఎటువంటి ఆలోచనలతో మనస్సు పరుగెత్తినా ఇదివరకటిలాగ ఆందోళనలు కలగటం మానేసింది. పంజరం నుంచి బయటపడ్డ పక్షిలాగ అనిపించింది. తనకు తోచినది కావలసినది ఇతరులు ఏమయినా అనుకుంటారేమోనన్న ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా చేసుకునే ధైర్యం వచ్చింది. దానికి కారణం కుమార్‌కి తనమీదగల గౌరవ ధోరణే. ప్రతి విషయంలోనూ తనలో సమానమయిన వ్యక్తిగా చూస్తాడు.

ఇంజను ఆపు చెయ్యకుండా కుమార్ కేసి చూసి చిరునవ్వు నవ్వింది. డోర్ తెరిచి వెనక సీటులో సామాను పెట్టి ముందు సీటులో కూర్చున్నాడు. మరొకసారి ఇద్దరి కళ్ళూ కలిసాయి. ఎలా ఉన్నావని ఒకరినొకరు పలకరించుకున్నాయి. కుమార్ తను డ్రైవు చేస్తానని అనలేదు. రాధ కళ్ళల్లోకి సీరియసుగా చూస్తూ "థేంక్స్" అన్నాడు.

కర్బు దగ్గర నుంచి రోడ్డు మీదకి మళ్ళించింది కారుని రాధ. నెమ్మదిగా యాక్సిలరేటరు ప్రెస్ చేసింది. ఇటు వైపున అటు వైపున ఇరుకుగా ఆగిన మిగతా కారులని తప్పించుకుని బయటపడి ఇంటర్‌స్టేట్ మీదకి వచ్చేసరికి అయిదు నిముషాలు పట్టింది. మళ్ళీ అరవై మైళ్ళ వేగంలో ఇంటిముఖం పట్టింది.

కుమార్ నిశ్శబ్దం రాధకి కొత్తగా కనిపించింది. ఇలా ట్రిప్ కి వెళ్ళి వచ్చినప్పుడల్లా అనేకరకాల ప్రశ్నలు వేసి తెగ మాట్లాడేవాడు. ఎయిరుపోర్టు నుంచి ఇంటికి వెళ్ళేలోపుగా తను చేసిన పనులన్నీ పూసగుచ్చినట్లు చెప్పేవాడు. ఈసారి నిశ్శబ్దం బద్దలుగొట్టే బాధ్యత రాధ మీద పడింది.

"మాధవి పెళ్ళి చాల బాగా జరిగింది. మీరు లేరని వెంకటేశ్వరుగారు, సుశీలగారు ఎన్నోసార్లు అనుకున్నారు. పెళ్ళికి వచ్చిన ప్రతిగెస్టు "కుమార్ కనిపించలేం?" అని అడిగినవాళ్ళే. అందరికి సమాధానం చెప్పలేక నోరునెప్పి పెట్టిందనుకోండి"

"ఎంతమంది వచ్చారేమిటి?" — ముక్తసరిగా అడిగాడు ప్రశ్న.

"నాలుగువందలమంది ఉంటారు. బాల్‌రూమ్ సరిపోదని భయపడ్డారు"

"సెరిమొనీ బాల్‌రూమ్‌లో జరిగిందా? మరి వాళ్ళు ఫైర్ పెట్టుకోవటానికి పర్మిషనిచ్చారా?"

"లేదు, వెంకటేశ్వరుగారు యూనివర్శిటీ సెంటరు డైరక్టరుతో చాలసార్లు మాట్లాడారు కాని కుదరలేదు. చివరకి పురోహితుడ్ని ఒప్పించి సమిధలతో మంట మానేసి, నూలువత్తితో పెద్దసైజు దీపం పెట్టి అగ్నిహోత్రం ప్రతిష్ఠ చేసారు".

పెళ్ళికొడుకు అమెరికనయినా మాధవి పెళ్ళి హిందూ సాంప్రదాయంలోనే జరిగింది. ముహూర్తం అయ్యాక అమెరికను పద్ధతిలో రిసెప్షను ఏర్పాటు చేసారు. మ్యూజిక్ వాయించటానికి ఒక బేండు ఏర్పాటు చేసారు. వాళ్ళు వాయించిన డాన్సు మ్యూజిక్‌కి చాలమంది గెస్టులు, పెళ్ళివారు డాన్సు చేసారు. రాధ పెళ్ళికొడుకుతోనూ, ఇతర అతిథులు కొందరితోను చాలసార్లు డాన్సు చేసింది. ఈ దేశం వచ్చిన రోజుల్లో కుమార్ తను కలిసి ఒక డాన్సు స్టూడియోకి వెళ్ళి డాన్సింగులెస్సన్సు తీసుకున్నారు. కుమార్‌తో కలిసి పనిచేసే డాక్టరు మార్టిను కూడా రిసెప్షనుకి వచ్చాడు. అతనితో కూడా చాలసార్లు డాన్సు చేసింది రాధ. కుమార్ గురించి వాళ్ళిద్దరూ చాల విషయాలు మాట్లాడుకున్నారు. తనుకూడా కుమార్ వెళ్ళిన కాన్ఫరెన్సుకి వెళుతున్నానని చెప్పాడు మార్టిను. కుమార్ చేసిన రిసెర్చి గురించి, దాని ప్రాముఖ్యత గురించి డాక్టరు మార్టిను చెబుతూంటే తనకెంతో చెప్పలేనంత సంతృప్తి, గర్వం కలిగాయి మనస్సులో రాధకి.

ఒక నిముషం నిశ్శబ్దంగా గడిచిపోయింది. ట్రాఫిక్ ఎక్కువగాలేదు. కారు సాఫీగా పోతోంది. మరొకసారి సంభాషణ ప్రారంభించింది రాధ.

"మాధవి, మార్క్ ఈవేళ హనీమూన్‌కి వెళ్ళారు హవాయి."

"ఎయిర్‌పోర్టుకి ఎవరెవరెళ్ళారు?" అన్నాడు కుమార్ సంభాషణ పొడిగించటానికి ప్రయత్నిస్తూ.

"మార్క్ పేరెంట్సు, మాధవి పేరెంట్సు వచ్చారు. నేను మాధవి క్లాస్‌మేట్సు రజని, కేరొలైన్‌లతో కలిసి వెళ్ళాను."

మళ్ళీ కొంత నిశ్శబ్దం. తనే మాట్లాడింది మళ్ళీ.

"డాక్టరు మార్టినుని కలిశారా కాన్ఫరెన్సులో"

"ఆ!"

"పెళ్ళి విశేషాలేమయినా చెప్పాడా?"

"నువ్వు బాగా డాన్సు చేసావని చెప్పాడు"

"ఓ! అదా."

"నువ్వు డాన్సు మరచిపోలేదన్నమాట. క్రిందటి నెల మొన్నన్న యూనివర్సిటీ పార్టీకి వెళ్ళినప్పుడు డాన్సు చేద్దామంటే చెయ్యనేలేదేం మరి?"

ఇవి నవ్వుతూ తేలికగా అంటున్న మాటలు కావని కుమార్ ముఖంలో గుర్తుపట్టింది రాధ. విషయం మార్చటానికి ప్రయత్నించింది. తను పరాయివానితో చనువుగా డాన్సు చేసినందుకు కుమార్‌కి నచ్చలేదని అర్థమయింది. నచ్చకపోవటమూ లేక జెలసీయా. మనస్సు పరిపరి విధాల పోయింది. తన మీద కుమార్‌కి చాల దృఢమయిన నమ్మకమని రాధ అభిప్రాయం. కాని ఈరోజు కుమార్ ముఖంలో కనిపించే రేఖలు మరొకరకమయిన సూచన చేస్తున్నాయి. తన స్వేచ్ఛ అతని మనస్సుని కష్టపెట్టిందో కలవరపరచిందో తెలియలేదు. అతని మనస్సులో రేకెత్తే వ్యక్తిగత భావాలకి తన ప్రవర్తనలు నిత్యం ఎలా కట్టుబడి ఉండగలవు! ఇది తన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకి కొత్తగా ఎదురయిన సరిహద్దు. తను చేస్తున్న ప్రతిపనీ సవ్యంగా అర్థంచేసుకుంటున్న కుమార్ మనస్సు ఈరోజు ఎందుకు కలవరపడుతోంది? పరిపరి విధాల రాధ మనస్సు పరుగెడుతూంటే మెర్సిడెసు మాత్రం కరక్టుగా ఇంటి దగ్గరే వచ్చి ఆగింది. ఆగగానే డోర్ ఓపెన్ చేసుకుని తన సామానులు తీసుకుని లోపలికి బయలుదేరాడు కుమార్.

లోపలినుంచి గట్టిగా అరుచుకుంటూ సురేఖ, కిశోర్‌లు వచ్చారు వాళ్ళ నాన్నని ఆహ్వానించటానికి. బరువయిన హృదయంలో కారులోంచి దిగి తనప్రవేశిస్తున్నది పంజరమేమోనన్న భయంలో రాధ ఇంటిలో అడుగుపెట్టింది.

—

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# CHAND PALACE

## FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices

Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard VISA AMERICAN EXPRESS

Enjoy Our Special Buffet Lunch Wednesday & Friday

BRING YOUR OWN WINE

**539-7433**

79 Washington Street, Morristown
(Route 24 West)

**$6.00 OFF**
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

# చూపులు

— జయప్రభ

రెండు కళ్ళ నుంచి
చూపులు
సూదుల్లా వచ్చి
మాంసపు ముద్దలపై
విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటాయి

చూపులెప్పుడూ ముఖంలోకి చూడవు
మాట ఎప్పుడూ మనసునుంచి పుట్టదు
కనిపించినపుడల్లా
కంపరం పుట్టేలా
వంటి మీద
చూపులు చెదల్లా పాకుతూ ఉంటాయి

ఆ కళ్ళల్లో
లక్ష వర్గాలున్నాయి
కానీ చూపులకి మాత్రం వర్గవిభేదాలు లేవు

ఆ చూపుల్లో ఎప్పుడూ
ఒక్కటే సంకేతం ఉంటుంది
చొంగకార్చే కుక్కలాంటి ఆకలుంటుంది
వికృతమైన భల్లూకపు పట్టులాంటిదేదో
విడవక కలల్లో సైతం వెంటాడుతుంది
చిక్కని ఈ అడివిలో
వెలుగుకీ చీకటికీ
తేడావే ఉండదు
చూపులనుంచి దాటుకోవటానికి
స్థలమనేదే ఉండదు

రోడ్డు మీద
బస్సులోను, క్లాసులోనూ
వేసే ప్రతి అడుగు వెనకా
శరీరంలోని ఏదో ఒక భాగాన్ని
గాయం చేస్తూ
విషపు చూపులు గుచ్చుకుంటూనే ఉంటాయి

ఒక్కోసారి భయమేసి
సుదూర ఆకాశంలోకి, శూన్యంలోకి
మాయమై పోవాలనిపిస్తుంది

కానీ
పలాయనం పరిష్కారం కాదని
విషపు చూపులనెదుర్కొనే
ముళ్ళలాంటి తీక్షణతని
కళ్ళకి నేర్పటం మొదలెట్టాను

ఇప్పుడు ఆ కళ్ళని వెంటాడటానికి
కళ్ళతోనే యుద్ధం చేస్తాను
సూటిగా రెండు క్షణాలు
కళ్ళలోకి చూడలేని పిరికి చూపులు
పాతాళం లోకి పారిపోతాయి

అప్పుడనుకుంటాను
కళ్ళకే కాదు
ఈ దేశం లోని ఆడదానికి
వళ్ళంతా ముళ్ళుండే రోజు
ఎప్పుడొస్తుందా అని !

---

**About the Poet**

Srimathi Jayaprabha is a well known contemporary poet in Andhra pradesh. She has an M.A.and M.Phil.in Telugu Literature, and P.G.Diploma in Theatre arts from Osmania University.She is currently working for her Ph.D degree in Theatre arts. She is at present visiting the University of Wisconsin to teach Telugu in the Department of South Asian Studies.She has published collections of her own poetry: "suryudu kooda udayistadu", "uddhonmukham ga".The above selection is from her recently published collection of poetry entitled "vamanudi moodo padam".She has published several essays of criticism including a critcal analysis on the place of woman in Telugu poetry which is published as "Bhavakavitvamlo stri".

Her feministic outlook gives her the advantage of a fresh perspective which is badly needed in current Telugu literature.Committed to uphold the feelings of all those who are suffering, she can reach the heart and soul of the reader with her disarmingly lyrical vocabulary.Direct and straight forward her poetry can civilize the uncivilized,and inspire the uninspired.She can unravel with ease and facility the female mystique and nature through her simple and elegant poetry.------------------------------------------------------------------P.Venugopala Rao

Authentic

South Indian Cuisine

35-66 73rd Street
Jackson Heights, N.Y. 11372
(718) 478-8822

# UDUPI

UTHAPPAM DOSAI UPPUMA POORI IDLI

---

Authentic

North Indian Cuisine

72-23 37th Avenue
Jackson Heights, New York
(718) 424- 2299

# UDUPI

## EXPRESS




**"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."**

**—Subhashita**

MADRAS
WOODLANDS

Management
Welcomes

# ALL OF YOU.

AUTHENTIC SOUTH INDIAN CUISINE
WITH DELICIOUS VEGETABLE SPECIALITIES
OPEN 7 DAYS - CREDIT CARDS ACCEPTED

FOR RESERVATIONS CALL: (212) 759-2440/1

208 E 49th Street (Between 1st & 2nd Ave.)
New York, NY. (Near U.N.)

# డబ్బు

రంగనాయకమ్మ

కోటి!

కోటి!!

ఏమిటి కోటి?

డబ్బు! ధనం! రూపాయలు!

కోటి రూపాయలు!!

ఆ విద్యాధిక యువకుడు

డన్న మాట – కట్నం!

కోటి రూపాయల కట్నం!!

ఆశ్చర్యంగా లేదూ?

ఏం ఆశ్చర్యంలే! ఇచ్చేవాళ్ళు వుంటే అడగడానికేం? ఒక్క కోటి ఏమిటి, రెండు కోట్లు అడగొచ్చు! నాలుగు కోట్లు అడగొచ్చు! వంద కోట్లయినా అడగొచ్చు! డబ్బుకి అంతం ఎక్కడ? అంకెలకి అంతం వుందా? ఇచ్చేవాళ్ళు వుంటే అడగడానికేం? అది కాదు ఆశ్చర్యం!

మరి, ఏమిటి ఆశ్చర్యం?

అంత కట్నం ఇస్తానన్నాడు – మామ! అదీ ఆశ్చర్యం! కోటి రూపాయల కట్నం కూడా, ఆశ్చర్యంకాని కట్నం అయిపోయినందుకే ఆశ్చర్యం! అదీ ఆశ్చర్యం!

అది మాత్రం ఏం ఆశ్చర్యంలే! కోటి రూపాయలు కట్నం ఇచ్చేవాడికి ఎన్ని కోట్ల ఆస్తి వుండి వుండాలి! ఆ కట్నదాత దశ కోటీశ్వరుడో, శత కోటీశ్వరుడో అయి వుంటాడు కదా? అందులో 'ఏక కోటి కట్నం' పారెయ్యడంలో ఆశ్చర్యం ఏముంది? అది కూడా కాదు నిజమైన ఆశ్చర్యం!

అయితే, ఏమిటి మరి నిజమైన ఆశ్చర్యం? ఆ యువతి సంగతే నిజమైన ఆశ్చర్యం. ఆమె కూడా అతనిలాగే చదువుకుంది. "ఇంత డబ్బు ఇస్తేనే నీతో జీవించడానికి ఒప్పుకుంటా" అనే మనిషితో జీవించడానికి ఒప్పుకున్న ఆ యువతితోనే అసలైన ఆశ్చర్యం!

"బాగా చదువుకున్న" యువకుడు కూడా కట్నం అడిగాడు!

"బాగా చదువుకున్న" యువతి కూడా దానికి అంగీకరించింది!

అతని చదువునీ, ఆమె చదువునీ పక్కన పెడితే, అతడూ, ఆమే మిగులుతారు.

అతడు పురుషుడు! ఆమె స్త్రీ!

పురుషులు కట్నాలూ, కానుకలూ అడుగుతారు. స్త్రీలు, వాటిని సమర్పించుకుంటారు! ఇక్కడ కూడా అదే సత్యం మిగిలినందుకే ఆశ్చర్యం! చదువుల్లో, పుస్తకాల బరువు తప్ప, ఏమీ లేనందుకే ఆశ్చర్యం!

"కట్నం తీసుకోవాలా, మామగారి ఆస్తిలో వాటా తీసుకోవాలా?" అని అల్లుడు చాలామంది పెద్ద మనుషులతో ఆలోచనలు చేశాడు.

"ఏది ఎక్కువైతే అది తీసుకో" అన్నారు తెలివైన వాళ్ళు. అంతేగా మరి!

"మామా! ఏది ఎక్కువ?" అని అడిగాడు అల్లుడు, మామని.

"ఆస్తిలో వాటా అయితే పది రూపాయలు ఎక్కువే. కానీ..." — మామ!

"కానీ...? వూ... కానీ?"

"కట్నమే మన సాంప్రదాయం."

"సాంప్రదాయం కోసం పది రూపాయలు వొదులుకోవాలా మామా?"

తెలివైన ఒకానొక పెద్దమనిషి 10 రూపాయల కోసం అల్లుడు తెచ్చుకోబోతోన్న ప్రమాదాన్ని పసిగట్టి — "ఆస్తిలో వాటా అయితే, ఆ ఆస్తి అంతా నీ భార్య పేరనే వుంటుంది. కట్నం అయితే నీ చేతిలోకి వస్తుంది—" అని తన తెలివినంతా ప్రదర్శించాడు.

"నా భార్యే నా చేతిలో వుండగా, భార్య ఆస్తి నా చేతిలో వుండదా?" అని అల్లుడు విస్తుబోతూ మరింత తెలివైన ప్రశ్న విసిరాడు.

"చెప్పలేం. కాలం మారిపోతోంది!"

"కాలం మారిపోతోందా? అంత మారిపోతోందా? నా భార్య నా చేతిలో వున్నా, ఆమె ఆస్తి మాత్రం నా చేతిలో వుండనంత మారిపోతోందా కాలం?"

"నీ భార్యే నీ చేతిలో వుండనంత మారిపోతోంది!"

"ఓహో! అలాగా! ... అయితే ఏం చెయ్యాలి?" — ఆందోళన చెందాడు అల్లుడు.

"10 రూపాయలు తక్కువైతే అయింది, కట్నమే తీసుకో. ఆస్తిలో వాటా జోలికి పోకు. అది మొగాడికి తెలివైన పని కాదు."

ఆ తెలివైన సలహా అల్లుడికి బాగానే వచ్చింది. కానీ, 10 రూపాయల నష్టం భరించడమా? అదే అతని సమస్య. ఈసారి తన స్వంత తెలివి మీదే ఆధారపడదలిచాడు. తెగ ఆలోచించి చివరికి "ఆ 10 రూపాయలు కూడా వదులుకోను" అని ప్రకటించాడు.

"ఏం చేస్తావు? ఎలా సంపాదిస్తావు?" అని తెలివైన పెద్ద మనిషి కూడా తెలివి తక్కువ మొహం వేశాడు.

"చూడు, ఏం చేస్తానో...! మామా! ఆ 10 రూపాయలు కూడా కొసరు వేసేసి 'కోటీ పది రూపాయలు' ఇచ్చెయ్యి! లేకపోతే..."

"వూ... లేకపోతే?" — మామ!

"ఇంకో సంబంధం చూసుకోక తప్పదు మీరు."

"వొద్దొద్దు. అంతమాట అనొద్దు. పదిమందిలో నన్ను అప్రతిష్టపాలు చెయ్యొద్దు—" అని అరిచి మామ అన్ని షరతులకీ వొప్పేసుకున్నాడు.

సంబంధం కుదిరిపోయింది!

"అల్లుడూ! 'డబ్బు'ని రొఖ్ఖంగా చూడడం నాకు ఎంతో ఆనందం. కోటి రూపాయల రాసిని కళ్ళారా చూస్తే ఎంత బాగుంటుందో. ఎప్పుడైనా చూశావా?"

"లేదు మామా! ఎప్పుడూ చూడలేదు. 'కోటి' అన్నావేమిటి? 'కోటీ పది' కదా? మాట మార్చగూడదు సుమా!"

"లేదు. మాట మార్చేది లేదు. డబ్బంతా బ్యాంకులో పడేసి చెక్కు ముక్క నీ చేతికి ఇస్తే నాకు ఇచ్చినట్టూ వుండదు, నీకు తీసుకున్నట్టూ వుండదు. డబ్బంతా రొఖ్ఖంగా నీ చేతికిచ్చేస్తాను, తీసుకో."

"అలాగే. అప్పుడు ఇన్‌కమ్ టాక్స్‌వాళ్ళకి లెక్కలు చెప్పక్కర్లేదు కూడా"

"అదే మరి లాభం. అడుగడుగునా ఏది లాభమో ఆలోచిస్తూ వుండాలి. ఇంకో మాట విను. డబ్బుని బస్తాలతో చూసుకోవడం నాకు చాలా ఇష్టం. ఎప్పటినించో 10 పైసల బిళ్ళలు పోగేస్తున్నాను. అదో సరదా నాకు. కోటి రూపాయల 10 పైసల బిళ్ళలు! ఎన్ని బస్తాల డబ్బో! ఒక షెడ్డునిండా పెట్టించాను బస్తాలు. చూడా లంటే రెండు కళ్ళూ చాలవు."

"నాకు చూపిస్తావా మామా! ఎంత బాగుంటుందో!"

"ఆ బస్తాలన్నీ నీకే. నీ కట్నం!"

"అన్ని బస్తాలా? లెక్కంతా బాగా పెట్టారా?"

"పెట్టారు. పనివాళ్ళే లెక్కపెట్టి బస్తాలు కట్టారు."

"పనివాళ్ళు లెక్కపెట్టారా? వాళ్ళని నమ్మలేం. వాళ్ళకసలు లెక్కలు రావు కూడా!"

"పోనీ ఒక బస్తా ఎక్కువే వేయిస్తాలే. నీ కళ్ళ ముందే తూకం వేయిద్దాం."

"వొద్దొద్దు. తూకంలో చాలా మోసాలు వుంటాయి."

"అయితే నువ్వే లెక్క పెట్టుకుంటావా?"

"ఆ , అదీ, అలాగే చేస్తాను. లెక్క ఇప్పుడు మొదలు పెట్టెయ్యనా? రెండు రోజుల్లో అయిపోదూ?"

"ఇప్పుడు కాదయ్యా! పెళ్ళయిన తర్వాత లెక్క పెట్టుకో."

"మరి పెళ్ళయిపోయాక, లెక్క తక్కువొస్తే..."

"తక్కువ అయినదానికి రెట్టింపు ఇస్తాను, సరేనా?"

"...సరే... సరే. డబ్బు బస్తాల షెడ్డు తాళం ఇప్పుడే నాకిచ్చెయ్యండి. నా దగ్గరే పెట్టుకుంటాను."

"మా అమ్మాయి దగ్గిర వుందిలే."

"వొద్దు. ఆ అమ్మాయి పెళ్ళి ముస్తాబులో పడి తాళం ఎక్కడన్నా పారేస్తుంది. నాకిచ్చెయ్యండి ఇప్పుడే."

"సరే, నీ ఇష్టం."

*　　*　　*

పెళ్ళికొడుకు, పెళ్ళి బట్టలతో పీటల మీద నించీ లేవగానే షెడ్డు వేపు పరుగెత్తి డబ్బు లెక్క మొదలు పెట్టాడు. ఆ క్షణం నించీ అతనికి ప్రపంచమంతా అంతర్ధానమైపోయింది, ఆ నాణాలు తప్ప! సూర్యోదయాలూ, చంద్రోదయాలూ, పౌర్ణములూ, అమావాస్యలూ, ఋతువులూ, కాలాలూ మొత్తం ప్రకృతే అంతర్ధానమైపోయింది!

కాలచక్రం దొర్లిపోతూనే వుంది!

*　　*　　*

అతను చివరి బస్తా లెక్క పూర్తిచేసేటప్పటికి ఇరవై నాలుగు సంవత్సరాలు గడిచాయి! లెక్క పూర్తిచేసి కోపంతో వొణికిపోతున్నాడు. "40 పైసలు తగ్గింది! ఎంత మోసం! ఒక బస్తా డబ్బు ఎక్కువ వేశానన్నాడు. అంతా దగా, మోసం! బుద్ధి చెపుతాను. కాళ్ళు పట్టుకునేలాగ చేస్తాను" అని గంతులేస్తూ వెనక్కి తిరిగాడు.

అక్కడ ఇద్దరు స్త్రీలు నిలబడి అతన్ని వింతగా చూస్తున్నారు. ఒక స్త్రీకి నలభై అయిదేళ్ళు దాటి వుంటాయి. ఆమె పక్కన, కొంచెంగా ఆమె పోలికలతో ఆమె కూతురిలాగ కనిపిస్తోంది, రెండో స్త్రీ.

లెక్కల పెళ్ళికొడుకు ఆ పెద్ద స్త్రీని కొంచెం అనుమానంగా చూశాడు, ఎక్కడో ఏదో వచ్చీరానీ జ్ఞాపకాలతో.

"నేను... పెళ్ళి... నువ్వేగా?"

"అవును."

"అయితే, నేను నిన్ను ఏలుకోను!"

"అలాగా? ఎందుకూ?"

"మీ నాన్నని పిలువు. ఎందుకో చెపుతాను. ఇంత మోసం చేస్తాడా?"

"ఏం మోసం చేశాడు?"

"40 పైసలు తగ్గింది."

"లెక్కపెట్టడంలో కొంచెం పొరపాటు జరిగివుం టు

ని.''

''కాదు, పనివాళ్ళు కొట్టేసి వుంటారు.''

''కాదు, వాళ్ళు తీసుకోదలిస్తే ఇంకా చాలా డబ్బు తీసుకునేవారే. లెక్కలో పొరపాటే అది.''

''ఇప్పుడు ఎవడు భరిస్తాడీ 'ప్పొరపాటు'? పిలూ నీ బాబుని.''

''ఆయన పోయి ఐదేళ్ళయింది.''

''పోయాడా? నాకు చెప్పకుండానే!''

''నీకు చెప్పకుండా చాలా విషయాలు జరిగిపోయాయి. పెళ్ళయిన తక్షణం నువ్వు డబ్బు లెక్కల్లో కూరుకుపోయావు. నీ కోసం నేను రెండు సంవత్సరాల వరకూ ఇక్కడికి తిరిగాను. నీతో ఈ లెక్కలన్నీ మాన్పించాలని చాలా ప్రయత్నించాను. నీతో మాట్లాడాలని నేను ఎప్పుడు వచ్చినా నువ్వు చెయ్యి అడ్డం పెట్టి 'అడ్డం రాకు, అడ్డం రాకు, లెక్క పాడైపోతుంది' అని కోపంగా చూసేవాడివి. నేను చేసిన తప్పేమిటో తొందరగానే నాకు అర్థమైంది. నీ ధోరణి చూసి చూసి నీ మీద ఇష్టమంతా నశించింది. నీతో జీవితం కన్నా మరణం మేలనే నిర్ణయానికి వచ్చేశాను. నా అదృష్టవశాత్తూ, ఈ నాటికీ నా భాగ్యమనిపించే వ్యక్తి నా జీవితంలోకి వచ్చాడు. అతనితో పెళ్ళికి మొదట మా నాన్న ఒప్పుకోలేదు. నా నిర్ణయం గట్టిగా చెప్పేసరికి ఆయన కూడా అంగీకరించాడు. డబ్బు మాటలు లేకుండా మా పెళ్ళి జరిగిపోయింది. ఆ సంగతి నీకు చెపుదామని ఆ రోజుమళ్ళీ వచ్చాను. నన్ను అంత దూరంలో చూడగానే ''నువ్వు రాకు, రాకు, రాకు. లెక్క జాగ్రత్తగా చూసుకోవాలి. అడ్డం రాకు'' అని కళ్ళెర్రజేసి కోపంగా చూశావు.


రెండేళ్ళకి మాకీ అమ్మాయి పుట్టింది. అప్పుడైనా చెపుదామని నీ దగ్గరికి మళ్ళీ వచ్చాను.

''లెక్క... అడ్డం రాకు. అడ్డం రాకు'' అని విలవిల్లాడుతూ, చేతులు అడ్డంగా తిప్పావు.

సరే, నీ లెక్కంతా పూర్తిఅయ్యాకే వచ్చి చెపుదామని ఇన్నాళ్ళూ ఆగాను. 24 సంవత్సరాలు గడిచాయి.''

''24 సంవత్సరాలా?!''

''అవును! 24 సంవత్సరాలు! మనిషి జీవితంలో మూడోవంతు కాలం! మన పెళ్ళినాడు జీవించి వున్న పెద్దవాళ్ళు చాలా మంది మరణించారు. ఈ రాష్ట్రంలో




5 ప్రభుత్వాలు మారాయి. మా అమ్మాయి కాలేజీ చదువు పూర్తిచేసింది. మా పుట్టింటివాళ్ళకి వ్యాపారంలో బాగా నష్టం వచ్చి ఆస్తి అంతా నాశనమయింది. ఆ బెంగతోనే మా నాన్న పోయాడు. ఆస్తి మీద ఆశలులేని నేనూ, నా భర్తా మొదటి నించీ సంతోషంగా వున్నాము. మా వుద్యోగాలతో మేము జీవిస్తున్నాము. నా జీవితం ఇలా మలుపు తిరగకుండా, నీతోనే ముడిపడివుంటే, నా కళ్ళు ఈనాటికీ తెరుచుకునేవి కావు. ఈ డబ్బంతా, మళ్ళీ మన పిల్లకి కట్నంగా ఇవ్వడం గురించే ఆలోచిస్తూ వుండేదాన్ని. కానీ, ఈనాడు, 'కట్నం' అనే మాట నా చెవులకి భరించలేనంత దుర్భరం. 'సతి', 'చెర', 'వురి' అనే మాటలు వుంటాయే, అంత దుర్భరం! మన చరిత్రంతా ఈ అమ్మాయికి చెప్పాను. ఇరవై నాలుగేళ్ళ నించీ డబ్బు లెక్కలు పెట్టుకుంటూ వున్న మనిషిని చూస్తావని ఈ అమ్మాయి ఆశ్చర్యపడుతూ వచ్చింది. మా నాన్న నీకు ఈ డబ్బు ఇవ్వకుండా వుంటే, మా నాన్నే కాదు ఎవ్వరూ నీకు కట్నం ఇవ్వకుండా వుంటే నీ జీవితం చాలా సహజంగా నడిచేది. ఈ డబ్బు కోసం జీవితంలో ఎంత సహజత్వం పోగొట్టుకున్నావో నీకు అర్థమైనట్టు లేదు. ఈ మాటలన్నీ నీతో అనాలని ఎంతకాలం నించీ ఎదురు చూస్తున్నానో! నిన్నీ ప్రమాదంలో నుంచి బయటికి లాగాలని ఎన్నిసార్లు ప్రయత్నించానో! నన్ను చూసీ చూడగానే నువ్వు 'డబ్బు లెక్క' తప్పిపోతుందని గాభరా పడేవాడివి. జీవిత మార్గమే తప్పిపోయిందనే సంగతి నీకు పట్టలేదు. పోనీలే, ఇప్పటికైనా నీ డబ్బు లెక్క ముగిసింది. ఇప్పటికైనా నేను చెప్పాలనుకున్న మాటలన్నీ చెప్పినందుకు సంతోషిస్తున్నాను.''

''హు! సంతోషం! ఎవరికి సంతోషం? 40 పైసలు తగ్గింది. తగ్గిందానికి రెట్టింపు ఇస్తానన్నాడు మీ నాన్న. అన్నీ దొంగ మాటలే. ఇప్పుడు ఎవడిస్తాడు నా 80 పైసలు?''

స్త్రీలిద్దరూ వెనక్కి తిరిగారు.

''మూర్ఖుడు!'' — అంది కూతురు.

''ఆనాడు సగం తప్పు నాది కూడా. నాతో జీవించడానికి డబ్బు ఇవ్వాలని అడిగినవాడితో జీవించడానికి నేనెలా ఇష్టపడ్డానో ఇప్పుడు అర్థం కాదు. నా తల్లిదండ్రులు నా కోసం ఇంత కట్నం ఇస్తున్నారని సంతోషించానేగానీ అంతకన్నా ఆలోచించలేకపోయాను.''

''నీ పొరపాటు నువ్వు తెలుసుకున్నావు కదా? అతను కూడా అలాగే తెలుసుకోవచ్చు. కానీ, ఎందుకు తెలుసుకుంటాడు? అతను డబ్బు ఇచ్చిన మనిషి కాదు, తీసుకున్న మనిషి!''

''అందుకే అతను దానికి శిక్ష అనుభవించాడు. ఒక జీవిత కాలం పోగొట్టుకున్నాడు.''

''నాన్న చెప్పినట్టు లోపం అంతా ఇంత డబ్బు ఒక మనిషి దగ్గర చేరడంలోనే వుందమ్మా! తాతయ్యకి ఇంత డబ్బు ఎలా వొచ్చింది? కట్నం అడిగే మనిషితో జీవించడానికి ఒప్పుకోకూడదంటావు నువ్వు. అసలు, డబ్బున్న మనిషితో జీవించడానికి కూడా ఒప్పుకోకూడదమ్మా! ఆస్తి వున్నప్పుడు, ఆస్తి లెక్కలు వుండవూ? నాన్న చెప్పినట్టు అసలు సమస్యంతా ఆస్తిలోనే వుంటుంది. ఆడపిల్లలు కట్నాలు ఇవ్వడం మానుకుంటే, అప్పటి నించీ వాళ్ళ ఆస్తుల లెక్కలు ప్రారంభమవుతాయి. ఆడపిల్ల వేపువాళ్ళు, మొగవాళ్ళవేపు ఆస్తుల గురించి తెలుసుకోడం లేదూ? ఆస్తుల్ని చూసి సంబంధాలు కుదుర్చుకోడం లేదూ? ఇదీ అలాగే. కట్నాల బేరాలన్నీ ఆస్తి లెక్కలుగా మారతాయి. అంతేకదా తేడా? ఆస్తులు వున్న మనుషుల జీవితాల్లో ఏముంటుందమ్మా, ఆస్తుల లెక్కలు తప్ప? పది పైసల బిళ్ళలు కాకపోతే, పది రూపాయల నోట్లు లెక్కలు పెడతారు, వందరూపాయల నోట్లు లెక్కలు పెడతారు. ఇరవై నాలుగు సంవత్సరాలు కాకపోతే ఇరవై నాలుగు గంటలు లెక్కలు పెడతారు. అంతేకదా తేడా? ఆస్తులు వున్నవాళ్ళ జీవితాల్లో ఎప్పుడూ డబ్బు లెక్కలే కదా? నేనైతే కట్నం తీసుకునే మనిషినే కాదు, ఆస్తి వున్న మనిషిని కూడా ప్రేమించలేను.''

*



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# ఇందుప్రియ - నవల

రచయిత్రి: పాటిబండ్ల మాధవలక్ష్మి

గతసంచిక తరువాయి

నారాయణరావుని డ్రాప్ చేసిన తర్వాత కారు తిన్నగా చోళా వైపు పోనిచ్చాడు కృష్ణ.

"ఫోంచేసి ఆ తర్వాత ఏ పిక్చర్‌కు వెళ్ళాలో డిసైడ్ చేద్దాం. నాకు మహా ఆకలిగా వుంది" అంటున్న కృష్ణతో

"ఇవాల్టికి హోటల్ కెళదాం. కాని రేపు డిన్నర్ మా ఇంట్లో ఎరేంజ్ చేస్తాను మీరు తప్పకుండా రావాలి. మధ్యాహ్నం అయితే ఇందుకు షూటింగ్ వుంటుంది అందుకని రాత్రికి ఎరేంజ్ చేద్దామనుకుంటున్నాను. నువ్వు షూటింగ్‌నుంచి ఎన్ని గంటలకొస్తావే ఇందూ?"

"కృష్ణ ఎన్ని గంటలకు రమ్మంటే అన్ని గంటలకు" అంటూ క్రీగంట కృష్ణ వైపు చూస్తున్న ఇందు నెత్తిన ఓ మొట్టికాయ వేసి

"ఆహా: ఈ బుద్ధి ఎప్పటినుంచండోయ్: కృష్ణా! పర్వాలేదు గుడ్ ప్రోగ్రెస్: ఈ పొగరుబోతు పోట్లగిత్త ఇంత సాధుజంతువులా మారిపోయిందంటే మీరేదో మంచి మంత్రమే వేశారన్నమాట!" అని నవ్వుతున్న వసుధ నవ్వుతో శృతి కలిపారు కృష్ణా, ఇందూ.

పైకి వెళ్ళి చైనీస్ రెస్టారెంటులో అంతక్రితమే కృష్ణ రిజర్వు చేసి పెట్టిన టేబుల్‌దగ్గర కూర్చుంటూ...."సో అంతా ప్లాన్డ్‌గానే చేశారన్న మాట: డిన్నర్‌కు ఇక్కడికి రావాలని ముందే నిర్ణయించారన్న మాట!"

"అబ్బ: వుండవే అన్నీ అన్న మాటలేనా? తమ్ముడి మాటలేమీ లేవా?" అంటున్న వసుధ మాటలకు కర్చీఫ్ అడ్డం పెట్టుకొని నవ్వు నాపుకుంటూ "ఇప్పుడు సినిమా పరిశ్రమలో అన్ని పనులూ జంటగా చేసేవే సక్సెస్ అవుతున్నాయని దాని గోల. ఒక్కో చిత్రానికి ఇద్దరు రైటర్స్, ఇద్దరు డ్యాన్సుమాస్టర్స్, ఇద్దరు మ్యూజిక్ డైరెక్టర్స్ యిలా అంతా జంటలమయం" అని నవ్వుతున్న ఇందును చూసి "ప్రియా: కొంచెంసేపు ఆ ప్రపంచాన్ని మరచిపోదామా?" మృదువుగా ఎంతో ఆత్మీయంగా ధ్వనించిన కృష్ణ స్వరం విన్న ఇందు బుద్ధిమంతురాల్లా నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుంది. స్టువర్డ్ వినయంగా విష్ చేసి మెనూ కార్డ్స్ టేబుల్‌మీద ఉంచాడు.

ఇంకా చెయ్యి నోటికి అడ్డం పెట్టుకొని వున్న ఇందు చేయి లాగేసి

"ఇప్పుడు నోరు తెరిచి నీకు కావలసినవేవో ఆర్డర్ చేయ్! వసుధా: మీరుకూడా మొహమాటపడకుండా ఏం కావాలో ఆర్డర్ చేయండి" అంటున్న కృష్ణవైపు కొంటెగా చూస్తూ

"మొహమాటమా? మాకా? అబ్బే: తిండి విషయంలో అలాంటివేమీ లేవు. అందులోనూ చైనీస్‌కు తీసుకొచ్చావు నీ పర్సు ఎంత భారీగా వున్నా అది మనం వెళ్ళేటప్పటికి తేలిక చేసే పూచీ మాది" అంటున్న ఇందువైపు చూసి నవ్వుతూ

"కృష్ణా: పాపం ఎన్నాళ్ళయిందో తిండి తిని ఐ మీన్ కడుపు నిండా తిని. అందుకే ఇందుకు యివ్వాళ ఏదైనా స్పెషల్ తినిపించాల్సిందే" అంది వసుధ.

అన్ని ఐటమ్‌లూ వివరంగా ఆర్డర్ చేస్తున్న కృష్ణవైపు చూసి "అదేవిటి? ఆర్డర్ చేయమని మాకు చెప్పి నువ్వే ఆర్డర్ చేస్తున్నావేం? పైగా అన్ని వెరైటీస్ ఎందుకూ వేస్ట్! మనం తినగలమా?"

"ఫర్వాలేదు ఇందూ: తినగలిగినన్ని తిందాం, ఈ రోజు సెలబ్రేట్ చేసుకోవాల్సిన రోజు కాదా?" అని అడుగుతున్న కృష్ణ కళ్ళలోకి చూసి చిన్నగా నవ్విన ఇందు

"అవును కృష్ణా: ఇవాళ డిన్నరుకు మా ప్రియా ఆంటీని కూడా పిలిచి వుండాల్సింది. నన్ను గురించి నా భవిష్యత్తునుగురించి ఆలోచించే నిజమైన శ్రేయోభిలాషిణి ఆమె" అంటున్న ఇందు కంఠంలో ధ్వనించిన ఆర్ద్రత శ్రోతలిద్దరినీ కదిలించింది.

ఇద్దరూ ఒకరి మొఖాలొకరు చూసుకున్నారు. వెంటనే వసుధ "ఇందూ యిప్పుడేం పోయింది రేపు డిన్నరుకు మా ఇంటికి పిలుద్దాం ఆంటీని కూడా"

"రేపు డిన్నరు మా ఇంట్లో ఎరేంజ్ చేద్దాం వసూ: మీ ఇంట్లో గౌతమ్‌గారు కూడా లేరు. ఒక్కదానివీ అవస్థపడతావు. అనవసరంగా హడావుడిపడతావు. ప్రియా ఆంటీనికూడా మా ఇంటికి పిలవాలనుకుంటున్నాను. ఎలాగూ వారం రోజుల్లో సింగపూర్ వెళ్ళి మళ్ళీ రెండు నెలలవరకూ రాను కదా: ఫ్రెండ్స్ అందరినీ పిలిచి గ్రాండ్‌గా మా ఇంట్లోనే కృష్ణకు డిన్నరిద్దాం" అంది ఇందు

వసుధ కృష్ణవైపు చూసింది.

"ఇందూ! రేపు డిన్నరు వసుధ ఇంట్లో అయితేనే అందరికీ మంచిది. ఇప్పుడే ఫ్రెండ్స్ ఎవరికీ ఏమీ చెప్పవద్దు. నువ్వు సింగపూర్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఎంగేజ్‌మెంట్ పార్టీ గ్రాండ్‌గా ఇద్దాం. ఇప్పటికి నువ్వు అంతగా యిష్టపడే ఆ ఆంటీ, వసుధా, నువ్వూ నేనూ చాలు ఎక్కువ క్రౌడ్ వద్దు. మళ్ళీ ఎన్నాళ్ళకో కలుస్తాం. రేపటి సాయంత్రాన్ని హడావుడిగా డిన్నర్‌కోసం వేస్ట్ చేసుకోడం నాకిష్టం లేదు" అంటున్న కృష్ణవైపు ఆరాధనగా చూస్తూ

"మహాతల్లీ! నిర్ణయాలు బాగానే వున్నాయి కానీ మూడు గంటలకు ఎక్కి కూర్చొంటే నా కనులు కెంపుతోటలని నాకు మాటిచ్చారు కాబట్టి ఇదేమిటని మీ యిద్దరూ ఛైనాని క్యారమ్స్‌గానీ ఆడుకోండి ఓ కే" అంటూ వసుధ ఇందువైపు చూసి కన్నుగీటింది.

"ఓ. కే. వసుధా! మీవని చెడగొట్టకుండా ప్రియను చూసుకొనే బాధ్యత నాది, అని నేను మాటిస్తున్నాను, అంటున్న కృష్ణ కళ్ళలో కదలాడిన కొంటెభావం చదవగలిగిన ఇందు కృష్ణ చేతిని గిల్లింది

"అబ్బ!" అంటూ చెయ్యి పైకితీసుకున్న కృష్ణవైపు చూసి

"ఏవిటి కృష్ణా గండుచీమలు చోళాలో కూడా వున్నాయా?" అంది వసుధ నవ్వుతూ.

"ఆహా: ఇందుగల దందులేదని సందేహము వలదు. ఇందు ఎందెందు వెదికిచూసిన అందందే కలదు" అని రాగయుక్తంగా అంటున్న కృష్ణ మాటలకు స్నేహితురాళ్ళిద్దరూ ఒకేసారి నవ్వారు.

"ఇంతకీ ఏ పిక్చర్‌కి వెళుతున్నాం?" అని అడిగింది ఇందు.

"గుడ్‌లక్ థియేటర్‌లో ఒక హిందీపిక్చర్ మనకోసమే అరేంజ్ చేయించాను దానికి వెళుతున్నాం!"

"మనకోసమా? అంటే ఇంకెవ్వరూ రారా!?" అంది ఇందు.

"ఊహూ ఎవ్వరూ రారు, మనం ముగ్గురమే చూస్తున్నాం, ఆ పిక్చర్‌చూసి ఆంధ్రా రిలీజ్ రైట్స్ తీసుకోవాలో అక్కర్లేదో నిర్ణయించాల్సిన బాధ్యత మీది"

"బాబోయ్ పెద్దబాధ్యతే నాకు ఈమంచిబెడ్డా బొత్తిగా తెలీదే మరచిపోయాను వసుధ మంచి క్రిటిక్? దానికినచ్చితే కళ్ళుమూసుకొని కొనెయ్యవచ్చు అంటున్న ఇందు చెవిదగ్గరగా వంగి

"మనం ఎలాగూ కళ్ళుమూసుకొనే కూర్చుంటాం, వసుధ ఒక్కతే సినిమా చూసేది కనుక తన అభిప్రాయమే ఫైనల్!" అంటున్న కృష్ణ భుజంమీద మెల్లగా తట్టి "యూసిల్లీ!అదా నీ ఆలోచన!" అంటున్న ఇందు కళ్ళు వింతకాంతితో మెరవడం చూసిన వసుధ తృప్తిగానిట్టూరుస్తూ

"మొత్తానికి యిద్దరూ కలిసి నాకో పెద్ద బాధ్యత నెత్తిన పెట్టారన్నమాట. ఏం చేస్తాం తప్పుతుందా!" అంది నవ్వుతూ. డిన్నర్ పూర్తి చేసుకొని తిన్నగా నుంగంబాకంలోవున్న ప్రీవ్యూథియేటర్ "గుడ్‌లక్"కు వెళ్ళారు ముగ్గురూ.

నిర్మాత సాదరంగా లోపలికి ఆహ్వానించి కూర్చోబెట్టాడు వాళ్ళకోసమే నిరీక్షిస్తున్నట్లు వుంది. వాళ్ళు వెళ్ళగానే స్టార్ట్ చెయ్యమంటారా సార్: అని అడిగాడు ప్రొడక్షన్ మేనేజర్.

"స్టార్ట్ చేయండి" అని కృష్ణ చెప్పగానే

పిక్చర్ స్టార్ట్ అయింది

తెరమీద బొమ్మల మాటలుగానీ, ఆ దృశ్యాలుగానీ ఇందును ఆకర్షించడం లేదు. తెరవైపు చూడకుండా తదేకంగా కుర్చీలో వెనక్కివాలి తనవైపే చూస్తున్న ఇందును చూసిన కృష్ణ మెల్లగా ఇందుచేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

"చీకట్లో మిల మిలా మెరుస్తున్న నాలుగు కళ్ళూ కలుసుకున్నాయి. ఆ కళ్ళలో ఒకరిపట్ల ఒకరికిగల అనురాగం స్పష్టంగా కనిపిస్తోంది.

చప్పుడు కాకుండా వసుధ ముందు రోలోకి వెళ్ళి కూర్చుంది

ఎందుకో ఇందు మనసులో ఏదో తెలిని ఆవేదన మొదలైంది. తనకు తెలీకుండానే కళ్ళవెంట కన్నీరు కురిసి చెంపల్ని తడిపేసింది. మెల్లగా ఇందు ముఖంమీదకు వంగిన కృష్ణ అనునయంగా ఇందు కళ్ళపై

ముద్దు పెట్టుకున్నాడు. ఉలిక్కిపడి చుట్టూ చూసింది ఇందు. దరిదాపుల్లో ఎవ్వరూ లేరు. వసుధ ముందు వరుసలోకి వెళ్ళి కూచున్న సంగతి కూడా తను గమనించలేదు ఎక్కడో ఫ్రంట్ సీట్‌లో ఆ పిక్చర్ ప్రొడక్షన్ కంట్రోలర్ కూర్చుని వున్నాడు

ఆ థియేటర్‌లో తనూ, కృష్ణా తమని గమనించే వారెవ్వరూ లేరన్న ఊహ ఇందుకు కొండంత బలాన్నిచ్చింది. ఎంతో హాయిగా అనిపించింది. తనకు తోడుగా నీడగా కొండంత అండగా నిలవడానికి కృష్ణ బలమైన గుండె తనకు ఆధారమైతే తనకింక దేన్నిగురించీ ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకో తనా నిర్ణయానికి వచ్చిన దగ్గర నుంచీ కృష్ణకు దూరంగా ఉండలేక పోతోంది. అతన్ని వదిలి వుండాలన్న భావనే మనసులో భయం పుట్టిస్తోంది. ఎంతో గొప్పగా తను కోరుకున్న తారాపథాన్ని చేరుకున్నా కలగని ఆత్మ సంతృప్తి, ఆనందం కృష్ణ స్పర్శ మాత్రాన, అతనివైపు చూస్తుంటే అతని మాటలు వింటుంటే కలుగుతోంది. ఇది ఏ జన్మబంధమో!"

కృష్ణ పరిస్థితీ ఇందు స్థితికి వ్యతిరేకంగా లేదు. ఇందు మనసు తనదని తెలిసిన క్షణంనుంచీ ఇందును వదలి వుండాలన్న ఊహనే భరించలేక పోతున్నాడు మెల్లగా ఇందుకే వినిపించేట్లుగా

"ప్రియా! నీ కళ్ళల్లో నీళ్ళెందుకు వచ్చాయి నేనేమైనా బాధ పెట్టానా?" అన్నాడు.

"లేదు కృష్ణా! నాకే తెలీకుండా మనసులో ఏదో వెలితిగా బాధగా భయంగా వుంది. నిన్ను వదిలి సింగపూర్ వెళ్ళాలని లేదు" లోగొంతుకతో మార్దవంగా ధ్వనిస్తున్న ఇందు మాట విని

"ప్రియా! నిజంగానా?" కృష్ణ కంఠంలో ధ్వనించిన ఆనందానికి అవధులు లేవు.

"నిజం కృష్ణా! కానీ ఈ ఒక్క చిత్రం నేను చేయక తప్పదు" అని దిగులుగా అంటున్న ప్రియచేతిని తనచేతిలోకి తీసుకొని పెదవుల కానించుకుంటూ

"దిగులుపడకు ప్రియా! వియోగం తర్వాత కలయికలో అంతులేని ఆనందముంటుంది" అన్నాడు కృష్ణ. ఇందుప్రియకే వినిపించేట్లుగా

రెండున్నర గంటలకాలం ఎలా గడిచిపోయిందో కృష్ణ ఇందు ప్రియ లిద్దరికీ తెలీలేదు సడన్‌గా లైట్లు వెలిగేసరికి యిద్దరూ సర్దుకొని కూర్చున్నారు. తమ ముందువరుసలో కూర్చున్న వసుధ లేచి నుంచొని, వెనక్కి తిరిగి అర్థవంతంగా నవ్వడంతో ప్రియ ఎప్పుడూలేంది సిగ్గుతో ముడుచుకు పోయింది. నెమ్మదిగా లేచి వసుధ దగ్గరకు చేరుకుంది. ముగ్గురూ వసుధ ఇంటికి చేరుకున్నారు. ఆరాత్రికి ఇందు అక్కడే వుంటానని ఫోన్‌చేసి చెప్పేసుండటం వల్ల ఇందునూ, వసుధనూ, అక్కడే డ్రాప్‌చేసి తను హోటల్‌కు బయలుదేరి వెళ్ళాడు కృష్ణ! కారు ప్రొద్దుటే డ్రైవర్ వచ్చి తీసుకొస్తాడు. నువ్వు కారు తీసుకొని వెళ్ళు కృష్ణా! అని ఇందు అనడంతో కృష్ణ కారు తీసుకొని వెళ్ళిపోయాడు

* * *

ఎలాగో నాలుగు గంటలకు షూటింగ్ పూర్తి చేసుకొని వసుధ ఇల్లు చేరింది ఇందు. ఆకాశంరంగు చీరమీద అందంగా బంగారురంగులో మెరుస్తున్న నక్షత్రాల్లాంటి చుక్కలు. అలాంటిదే బ్లౌజు వేసుకొంది. తల నిండా మల్లెలు తురుముకొంది. తలంటిన తల రింగులుగా తిరిగిన జుట్టు నొసటన పడి నాట్యం చేస్తోంది. బ్లాకలర్ క్రిస్టల్స్‌మాలకు బంగారు లాకెట్ వున్న గొలుసు. కుడిచేతికి అరడజను బంగారు గాజులు ఎడం చేతికి గోల్డ్‌చైన్ రిస్ట్‌వాచ్. భువినుంచి దిగివచ్చిన దేవకన్యలా, మారుతీ కారు స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చిన ఇందుకు వాకిట్లోనే ఎదురైన కృష్ణ డోర్ తీసి దిగేయందించాడు.

అలవోకగా అందంగా నవ్వుతూ కృష్ణ చేయి పట్టుకొనే హాల్లోకి నడిచింది ఇందు. ఇద్దరూ వెళ్ళి సోఫాలో కూర్చున్నారు.

"ఎంత సేపైంది కృష్ణా నువ్వు వచ్చి?"

ఇప్పుడే అయిదునిముషాలైంది వసుధ కాఫీ పట్టుకొస్తానని లోపలికెళ్ళింది. కారు చప్పుడైతే నేను వచ్చాను. వచ్చి చూద్దును గదా చుక్కల ఆకాశాన్ని ఒంటికి చీరగా చుట్టుకున్న అందాల చందమామ ఎదురైంది అన్నాడు మృదువుగా ఇందు చేయి తన చేతిలోకి తీసుకొని నొక్కుతూ

"అబ్బో! కవిత్వంకూడా వంట బట్టిందే దొరగారికి" అంటుండగా ట్రేలో కాఫీతో వచ్చిన వసుధ కాఫీ టీపాయ్‌మీద పెట్టి పమిటచెంగుతో నుదుట పట్టిన చెమట తుడుచుకుంటూ

"అమ్మయ్య వచ్చావు కదా! నువ్వు రాలేదు నాకింకా పని కాలేదు కృష్ణ వచ్చేశారు. ఏం చేయాలా అని ఆలోచిస్తున్నాను"

"కొంపదీసి నన్నిప్పుడు పిండి రుబ్బమనవు కదా" అని నవ్వుతున్న ఇందు జడ చేతిలోకి తీసుకొని

"నువ్వు నన్ను డిస్టర్బ్ చేయకుండా కృష్ణకు కంపెనీ ఇస్తే అదే పదివేలు. ఏ పిండీ రుబ్బనవసరం లేదు. ప్రియా ఆంటీ సరిగ్గా ఆరు గంటలకు వస్తానన్నారు. బుద్ధిగా ఈ కాఫీ త్రాగి మీరిద్దరూ అప్పటివరకూ పైన గదిలో కూర్చొని కబుర్లు చెప్పుకుంటుండండి. ఆంటీ రాగానే మీ దగ్గరకు పంపిస్తాను. ఓ. కే మరి నే వంటగదిలోకి వెళుతున్నానే ఇందూ విత్ యువర్ పర్మిషన్" అంటున్న వసుధ చేతిలోనుంచి ఇందు జడ లాక్కుని వెనక్కు విసరడంతో అది కృష్ణ చెంపకు తగిలింది?

"ఉద్ధరించావులే! ఇదేనా మర్యాద మమ్మల్ని ఇంటికి పిలిచి నువ్వు వంటగదిలో దూరతావా?" అంది ఇందు చిరుకోపంగా,

"పోవే! మీతో కబుర్లు చెబుతూ కూచుంటే వంటెలా అవుతుంది? అయినా రెండుగంటలే గదా, ఈలోపు ఆంటీ ఎలాగూ వస్తారు, మీకు కంపెనీ యివ్వడానికి. నీకు పెద్ద జడ వుంది కదాని దానితో కృష్ణను కొట్టడం ఏమీ బాగోలేదమ్మాయ్ ఏమైనా" అంటున్న వసుధ మాటలకు ఇందూ కృష్ణా ఇద్దరూ ఒక్కసారే నవ్వేశారు.

"సరే కృష్ణను తీసుకొని పైకి వెళ్ళవే" అంటున్న వసుధవైపు నడిచింది ఇందు మెల్లగా. ఇందును అనుసరించాడు కృష్ణ.

ఒక్కో మెట్టే పైకి ఎక్కుతుంటే ఇందు మనసులో చిత్ర విచిత్రమైన ఆలోచనలతో ఏదో పులకింతగా కలవరంగా మనసులో ఏదో తెలిని భావనమైకృత ఆ అనుభవం అనుభవైకవేద్యం. ఆమె వెంటే పైకి ఒక్కో అడుగే వేస్తున్న కృష్ణకు కృష్ణవేణిలా ఇందు మెడపైనుంచి జీరాడుతూ అందంగా హొయలుగా కదులుతున్న జడ అందాన్నిచూస్తున్న మనసులో ఉవ్వెత్తున రేగుతున్న కోరికలను కళ్ళెం వేసుకుంటూ ఇందుతో పాటు పైగదికి చేరుకున్నాడు కృష్ణ

అందంగా సర్దిన గదిలో ఒకప్రక్కగా బెడ్, హాలు మధ్యగా పచ్చటి కార్పెట్ దానిపై సోఫాసెట్టు. మధ్యలో టీపాయ్‌మీద క్యారంబోర్డు అమర్చి వుంది. మెల్లగా వెళ్ళి సోఫాలో కూర్చుంది ఇందు. తామిద్దరే ఆ గదిలో వున్నామన్న ఊహ ఇందును మూగదాన్ని చేసింది. కృష్ణ పరిస్థితీ అదే. కృష్ణ ఎదురు సోఫాలో కూర్చున్నాడు. ఎలాగో మాట పెగల్చుకొని,

"క్యారమ్స్ ఆడదామా ప్రియా?" అన్నాడు కృష్ణ.

"నో, నాకు యిప్పుడేమీ ఆడాలని లేదు. ఏమైనా కబుర్లు చెప్పు కృష్ణా!" అంది ఇందు మృదువుగా కళ్ళెత్తి కృష్ణ కళ్ళలోకి చూస్తూ

ఆ చూపుల్లో ఏ భావం కనిపించిందో కృష్ణ లేచి ఇందు ప్రక్కన సోఫాలో వెళ్ళి కూర్చున్నాడు.

అప్పటి వారిస్థితిలో మాటలకంటే మూగగానే ఒకరి మనసు ఒకరికి అర్థమైపోతుంది.

"ఇందూ!"

"ఊ"

"ఏదైనా మాట్లాడు"

"ఏం మాట్లాడను."

"ఏదైనా సరే! ఇలా మౌనంగా కూర్చుంటే ఎలా! మళ్ళీ నువ్వు సింగపూర్‌నుంచి వచ్చేంతవరకూ జ్ఞాపకం వుండేలా తీయగా అలా అలా మాట్లాడుతూ వుండు, నేను వింటూ వుంటాను, అంటున్న కృష్ణ అలాగే సోఫాలోనే ఒరిగి ఇందు ఒడిలో తలపెట్టుకొని ఇందు మెడచుట్టూ చేయివేసి తన ముఖంమీదకు వంచాడు. అప్రయత్నంగానే ఇందు కృష్ణ ముఖంమీదకు వంగింది. కృష్ణ మృదు మధురమైన ఇందు అధరాలపై తీయగా ముద్రవేశాడు.

కృష్ణ నొక్కుల జుట్టులో వేళ్ళు దూర్చి నెమ్మదిగా దువ్వుతూ "కృష్ణా! ఈనాటి కూడా నేను కాదంటే ఏంచేసేవాడివి? ఇంకా అలా నాకోసం నిరీక్షిస్తూనే వుండేవాడివా?" నువ్వు నన్ను కాదనలేవన్నది నాకెప్పుడో అర్థమైంది.

"ప్రియా! అయితే నీ నోటివెంట అంగీకారాన్ని పొందకుండా నిన్ను పొందాలని నేనెప్పుడూ అనుకోలేదు. ఆమాట వినడంకోసం ఎన్ని యుగాలైనా నిరీక్షించడానికి నేను వెనుకాడేవాడిని కాదు. కానీ

అదృష్టవశాత్తు నాదేవి యుగాలనిరీక్షణ తప్పింది నన్ను తనవాడిగా అందరి ముందూ డిక్లేర్ చేయబోతోంది. ఇంతకంటే సంతోషకరమైనరోజు నా జీవితంలో మరొకటి వుండదని నేననుకోను" మనస్ఫూర్తిగా నిండుగా మృదుమధురంగా ఆ మాటలు చెబుతున్న కృష్ణ ముఖంలోకే రెప్పవాల్చ కుండా చూస్తున్న ఇందు కళ్ళనుంచి రెండు కన్నీటిబిందువులు జారి కృష్ణ మొఖంపై పడ్డాయి.

"ప్రియా? ఏమిటిది అంటూ ఆమె ఒళ్ళోనుంచి లేచిన కృష్ణ ఎదపై వాలిపోయిన ఇందు తనకే తెలీకుండా అతన్ని అల్లుకుపోయి వనివెక్కిరా ఏడ్చింది. ఏడుస్తున్న ఇందు వీపుపై మెల్లగా తడుతూ

"ప్రియా! ప్లీజ్ కంట్రోల్ యువర్ సెల్ఫ్! ఎందుకీ ఆవేదన సంతోషంగా వుండాల్సిన సమయంలో నువ్విలా కంట తడిపెడితే, నా గుండెల్నిలా తడిపేస్తే ఎలా! ఇప్పుడు మీ ఆంటీ వస్తే నేనేం సమాధానం చెప్పాలి? పైగా నీ కాటుక మరకలుకూడా అంటిందావు" అంటూ ఇందు గడ్డం పట్టుకొని పైకిలేపిన కృష్ణవైపుచూసి ఎంతో ఆత్మీయంగా అను రాగం పొంగే ముఖాన్ని క్రిందకువంచి గట్టిగా ముద్దుపెట్టుకొని, వెంటనే సిగ్గుగా అతన్నించి దూరంగా జరిగి సోఫాలోకూర్చుని పమిటకొంగు వేలికి చుట్టుకుంటూ ముసిగా నవ్వుతున్న ఇందువైపు తృప్తిగా చూశాడు కృష్ణ

"అమ్మదొంగా ఇంతటి అనురాగాన్ని ప్రేమనీ ఇన్నాళ్ళు గుండెల్లో దాచుకున్నావన్న మాట! మీ ఆడవాళ్ళు ఎప్పుడూ ఇంతే! ఎంత ప్రేమ వున్నా అది పైకి కనిపించనివ్వరు దానితో ఏ విషయం తెలీక మేం తికమక పడిపోతుంటాం. చివరికి అంతటి ప్రేమనీ ఒక్కసారే మామీద కురిపించి ఉక్కిరి బిక్కిరి చేసేస్తారు. ఇప్పుడు నేనేం చేయను? అని ప్రక్కనే కూర్చుని కొంటెగా అడుగుతున్న కృష్ణ ముఖాన్ని దూరంగా నెడుతూ.

"తమరిప్పుడింకేమీ చేయవద్దు. కొంచెం దూరంగా జరిగి కూర్చోండి. ఆంటీ వచ్చే టైమైంది" అంటున్న ఇందు కళ్ళలో మెరుస్తున్న చిలిపితనాన్ని చూస్తూ

"నువ్వుదూరం....దూరం అని ఇన్నాళ్ళు అపావు కాబట్టి ఆగాను. మరి ఇప్పుడు నీ అంతట నువ్వే దగ్గరకొచ్చి మళ్ళీ నన్ను దూరం.... దూరం అనడం న్యాయమేనా!" దీనంగా మొఖంపెట్టి అడుగుతూ ఇందు వైపు చూస్తూ చేతులు చాపాడు కృష్ణ.

అడ్డంగా తలవూపుతున్న ఇందు భుజాలపై కృష్ణ చేతులు పడగానే చిగురుటాకులా వణికింది ఇందు మేను. ఏదో తెలియని పులకింత నర నరాన్ని ఆవహించింది. కళ్ళు అరమోడ్పులయ్యాయి ఆ పరిష్వంగంలో నుంచి బయటపడాలంటే ఇద్దరికీ అసాధ్యంగా వుంది. ఎలాగో కొంత ప్రయత్నంతో తనను తాను కంట్రోలు చేసుకున్న ఇందు నెమ్మదిగా కృష్ణ కౌగిలి విడిపించుకుంది.

తృప్తిగా మెరుస్తున్న కళ్ళతో ఇందువైపు చూస్తూ

"థ్యాంక్యూ డియర్! ప్రస్తుతానికి ఇంతటితో తృప్తి పడతాను." అంటూ కొంటెగా నవ్వుతూ ఇందు పమిటచెంగు చేతిలోకి తీసుకొని దానితో తన ముఖాన్ని తుడుచుకుంటున్న కృష్ణ.

తలుపుమీద చిన్నగా చప్పుడు కావడంతో చప్పున ఇందు పమిట వదిలేశాడు.

"మే ఐ కమిన్" అంటూ లోపలికి ప్రవేశించిన ప్రియాదేవిని చూసి ఇద్దరూ లేచి నుంచున్నారు.

ప్రియ త్వరగా ప్రియాదేవి దగ్గరకువెళ్ళి ఆమె చేయి పట్టుకొని తీసుకొచ్చి సోఫాలో కూర్చోబెడుతూ

"ఆంటీ: కృష్ణ" అంటూ ఇద్దరికీ పరిచయం చేసింది.

కృష్ణవైపు తృప్తిగా చూస్తూ

"ఏంబాబూ! మీ నాన్నగారు బాగున్నారా?" అని అడుగుతున్న ప్రియాదేవి వైపు ఆశ్చర్యంగా చూస్తూ

"ఆంటీ: కృష్ణ మీకు ముందే తెలుసా" అని అడిగింది ఇందు. ఏదో అనబోతున్న కృష్ణ మాట మధ్యలోనే కట్ చేస్తూ

"అదేమిటి ఇందూ? వాళ్ళ నాన్నగారు తెలిసిందెవరికి? ఆయన లీడింగ్ ఫైనాన్సియర్ కదా! ఒకపిక్చర్ విషయమై ఫైనలైజ్ చేయడానికి కృష్ణ ఒకసారి నన్ను కలిశాడు. అప్పుడే చూశాను' అంది ప్రియాదేవి.

"మరి నాతో ఎప్పుడూ చెప్పలేదేం ఆంటీ కృష్ణ మీకు ముందే తెలుసని?" అంటూ చిన్నపిల్లలా బుంగమూతి పెట్టిన ఇందు చేయి తన చేతుల్లోకి తీసుకుంటూ

"చూడమ్మా! నేను కృష్ణను ఒక్కసారే చూశాను. పైగా ఈ కృష్ణ నీ కృష్ణ అని నాకెలా తెలుస్తుంది. నువ్వు చెప్పందే!" అంటున్న ప్రియాదేవిమాటలకు సిగ్గుపడ్డ ఇందు.

"పోండి ఆంటీ మీకు కూడా ఎగతాళిగా వుంది మొత్తానికి అందరూ కలిసి ఒప్పించారుగా! మీరు మాట్లాడుతూ వుండండి ఆంటీ, నేను క్రిందకెళ్ళి వసుధ ఏస్థితిలో వుందో చూసొస్తాను" అంటూ అక్కడినుంచి నెమ్మదిగా జారుకుంది.

వెళ్ళిపోతున్న ఇందునే చూస్తున్న ఇద్దరూ నవ్వుకున్నారు.

"కృష్ణా! ఏమంటోంది మా ఇందూ?" అని అడుగుతున్న ప్రియాదేవి వైపు గౌరవంగా చూస్తూ

"ఆంటీ! మీలాంటి పెద్దల ఆదరణ అంత, దొరకడం నా అదృష్టం మీ సహకారమే లేకపోతే ఇందు ఇంతత్వరగా దారికి వచ్చేది కాదేమో"

"ఇందులో నేను చేసిందేముంది కృష్ణా! ఇందు మనసులో నీకు స్థానం మొదటినుంచీ వుంది. అయితే వెండితెరపైగల వ్యామోహం కీర్తి కాంక్ష, ఆ స్థానానికి అడ్డుతెరగా నిలిచి, ఇన్నాళ్ళు తన మనసేమిటో తనే తెలుసుకోలేక పోయింది. ఇప్పుడు ఆ తెరలు తొలగిపోవడంతో స్వచ్ఛమైన అంతరంగంలో నీరూపం ఆమెకు స్పష్టమైంది. అదే మన మంతా కోరుకున్నది. అలాగే జరిగింది" అంది నవ్వుతూ

"ఆంటీ నేను రేపు బొంబాయ్ బయలుదేరుతున్నాను. నేను వూహించినట్లే ఇప్పటివరకూ అన్నీ జరిగాయి. ఇందు సింగపూర్ నుంచి సురక్షితంగా తిరిగి వచ్చేంతవరకూ నేను ఏ ఇతర విషయాలూ ఆలోచించ దలచలేదు.

"థాంక్యూ కృష్ణా! ఆ విషయం ఆల్‌రెడీ బెస్ట్! మై చైల్డ్! అంటున్న ప్రియాదేవి కళ్ళలో సన్నటి నీటిపొర తళుక్కున మెరవడం కృష్ణ దృష్టిని దాటి పోలేదు.

ఇంతలో టీ తీసుకొని లోపలికి వస్తున్న వసుధ, ఇందుప్రియల వైపు చూసి.

"ఏం వసూ! భోజనం పెడతానని పిలిచి ఇదేంటోయ్ ఇప్పుడు టీ ఇస్తున్నావు?" అంటున్న ప్రియాదేవి వైపు చూసిన వసుధ ఇందువైపు చూపిస్తూ.

"ఆంటీ ఈ నేరం నాది కాదు! ఇందుది. అదే భోజనానికి ఎలాగూ ఎనిమిదిన్నరా తొమ్మిది అవుతుంది కదా, అందరం ఓసారి మళ్ళీ టీ త్రాగుదామే ఆంటీ కూడా వచ్చారు కదా అంది సరేనని. టీ పట్టుకొచ్చాను" అంది నవ్వుతూ

అంతా కూర్చుని టీ తీసుకుంటుండగా క్రింద నుంచి పనికుర్ర వాడు వచ్చి.

"అమ్మా మీకు ఫోను" అనడంతో సోఫా ప్రక్కనే వున్న ఫోన్ తీసింది వసుధ.

"హల్లో! వసుధా! ఏం చేస్తున్నావు, నేను రావడం మరో వారం రోజులయ్యేట్లుగా వుంది. నీ ఫ్రెండు ఇందు ప్రయాణ మెప్పుడూ?"

"ఏవిటండీ! ఇందు వచ్చే వారమే సింగపూర్ బయలుదేరుతోంది. అది ఇప్పుడిక్కడే వుంది. మీరు ఆ టైమ్‌కు కూడా రారా?"

"లేదు డియర్! బహుశా ఆ టైమ్‌కు మేము లొకేషన్ సెలక్షన్ కోసం వెళ్ళాల్సి వుంటుంది. ఫోను ఇందుకివ్వు లేదా నాతరఫున నువ్వే విషెస్ చెప్పు"

"మీరే మాట్లాడండి" అంటూ ఫోను ఇందుకిచ్చింది వసుధ. ఇందు ముఖాన అయిష్టత కదలాడినా అది వసుధ కంటపడటం యిష్టంలేక ఫోను అందుకుంది ఇందు.

"హల్లో!" మెల్లగా మధురంగా ఇందు కంఠం వినిపించగానే గౌతమ్ చాలా హాపీగా ఫీలయ్యాడు.

"హాయ్! ఇందూ! నువ్వు మమ్మల్నందరినీ వదిలి, సముద్రాలు దాటి కొన్ని వేల మైళ్ళదూరం వెళుతున్నావు. అక్కడ మాత్రం నిన్ను దేవుడుకూడా రక్షించలేడు. నా నుంచి తప్పించుకో గలిగానని సంతోష పడకు, ముందుంది ముసళ్ళ పండుగ. నువ్వు నటించే చిత్రానికి నాకు డైరెక్షన్ చేసే ఛాన్సు కూడా లేకుండా చేశావు కదా! నేనిది జన్మ జన్మ లకూ మరచిపోను!" ఇంకా ఏమిటో మాట్లాడబోతున్న గౌతమ్‌కు ఆ అవ

కాశం యివ్వకుండా ఫోను పెట్టేసింది ఇందు. "అదేవిటే పెట్టేశావేం? నేను మాట్లాడదామనుకున్నానే?" అని అమాయకంగా అంటున్న వసుధకు బదులేం చెప్పాలో తెలీక

"లైన్ కట్ అయింది వసూ! మళ్ళీ రాత్రికి నువ్వు ఫోను చేసి మాట్లాడు" అంటున్న ఇందు కంఠంలో ఎక్కడలేని నీరసం ఆవహించడం వసుధ గమనించకపోయినా మిగతా శ్రోతలిద్దరూ గమనించారు.

అప్పటివరకూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా వున్న వాతావరణంలో ఒక్కసారిగా స్తబ్ధత ఆవరించింది. టీ తీసుకెళుతున్న కుర్రాడితోపాటు వసుధ కూడా క్రిందకు వెళ్ళడం చూసిన ప్రియాదేవి "వసుధా హిందీ టేప్ ఏదైనా ఉంటే పంపించు పైకి!" అంది.

"అలాగే ఆంటీ రెండు మూడు క్యాసెట్స్ ఉన్నాయి మీకు ఏది నచ్చితే అది చూడండి, నా వంట అయిపోగానే పిలుస్తాను" అంటూ వెళ్ళిపోయింది వసుధ.

ఆనందంగా గడపవలసిన ఆసాయంత్రం అపశృతిలా గౌతమ్ ఫోన్ రావడంతో ఇందు మనసంతా పాడైంది. ఎంత ప్రయత్నించినా మళ్ళీ మనిషి మామూలుగా కాలేకపోయింది. ఎంతో ఆప్యాయంగా వసుధ వండిన వంటకాల రుచి కూడా ఇందు ఆస్వాదించలేకపోయింది.

ఇందు అలా సడన్‌గా మూడీగా ఎందుకు మారిపోయిందో వసుధకు అర్థం కాలేదు.

మిగతా ఇద్దరూ ఇందును ఏదో జోక్ చెప్పి నవ్విస్తూ కొంతవరకూ ఆమెను యథాస్థితికి తీసుకురావడానికి శతవిధాల ప్రయత్నిస్తూనే వున్నారు

వీడియోలో "మేరానామ్ జోకర్" రన్ అవుతోంది. ఆ పిక్చర్ చూస్తూ భోజనాలు కానిస్తున్నారు ఉన్నట్టుండి కరెంట్ పోవడంతో వసుధ చాలా అప్‌సెట్ అయింది. వెంటనే ప్రక్కనే పెట్టి వున్న పెద్ద క్యాండిల్ తీసి వెలిగించాడు కుర్రాడు రాము. ఆ లేత వెలుగులో ఎదురుగా కూర్చున్న ఇందు ముఖం వైపు చూస్తున్న కృష్ణకు వెంటనే ఆ ముఖాన్ని గుండెలకదుముకొని "డోంట్ వర్రీ ప్రియా! నేనున్నంత కాలం నువ్వు దేనికీ బాధపడకూడదు. నీబాధలన్నీ నావిగా చేసుకుంటాను నా జీవితానికి ప్రప్రథమ ప్రేరణవు నువ్వు సుమధుర సుందర శీతల పవనాలలో వెలసిన సౌదామినివి. నువ్వు లేకపోతే నాకీ విశ్వమే లేదు. నువ్వే నాకున్న సర్వస్వానివి, నీ కళ్ళలో కాంతిరేఖలు చూడటానికి నేను ఏమైనా చేయగలను నువ్వు మనసారా నవ్వితే మయూరి నాట్యం చేస్తుంది. నా మనసు నీకోసం ఎప్పుడూ నవ్వుతూనే వుండాలి ప్రియా! ఒక సన్నటి బాధా వీచిక, నీముఖాన వీచినా అదినేను సహించలేను అని చెప్పాలని ఎంతగానో అనిపించింది కానీ ఏమీ చెప్పలేకపోయాడు

అయితే కృష్ణ చెప్పాలనుకున్న మాటలన్నీ అతని కళ్ళలో చదవగలిగిన ఇందు తననితాను స్వాధీనంలోకి తెచ్చుకుంటూ

"ఏయ్ వసూ! కరెంటు పోయింది. ఐస్‌క్రీం కరిగి నీరైపోతుంది ముందది తియ్యి ఫ్రిజ్‌లోనుంచి అనడంతో ప్రియాదేవితో సహా అంతా ఒక్కసారే పెద్దగా నవ్వేశారు.

ఫ్రిజ్‌లోనుంచి ఐస్‌క్రీం తీసుకొచ్చిన వసుధ

"నువ్వింతసేపు మూడీగా వుండటానికి కారణం నేను యిందాక నువ్వు అడగగానే ఐస్‌క్రీం పెట్టక పోవడమే అని తెలిసి వుంటే అప్పుడే పెట్టేదాన్ని కదే తల్లీ! అనవసరంగా చక్కటి సాయంత్రాన్ని పాడుచేశావు" అని నవ్వుతూ ఐస్‌క్రీం గిన్నె అలాగే పట్టుకొచ్చి ఇందు ముందు పెట్టింది.

"ఏంటే యిది? అంతా నన్నే తినమంటావా? మిగతా వాళ్ళకేం పెడతావు?" అని ఇందు కొంటెగా అడుగుతుండగానే కరెంటు వచ్చింది.

"నీకు దయ కలిగి తలా కొంచెం పెడితే తింటాం! లేదంటే మాకు ప్రాప్తం యింతే అనుకుంటాం" అంటున్న వసుధ నెత్తిన మొట్టికాయ వేస్తూ

"తెలివికి సంతోషించాం కానీ ఆ అయిస్‌క్రీంకప్పు అలాఅందుకో అందరికీ పెడతాను" అంటున్న ఇందు వైపు చూసి నవ్వుతూ "అయితే నీకు దయొచ్చినంత పెడితే దానితో మేం తృప్తి పడాలంటావు అంతేనా ఇందూ!" అంటున్న కృష్ణ వైపు చిరుకోపంగా చూస్తూ ఐస్‌క్రీం గిన్నె అతని వైపు నెడుతూ "పోనీ నువ్వే పెట్టు నీ దయ వచ్చినంత!" అంటున్న ఇందు మాటలకు ముగ్గురూ ఒక్కసారే పెద్దగా నవ్వేశారు.

భోజనాలు పూర్తవగానే వసుధ స్పెషల్‌గా తెప్పించిన బెనారస్ పాన్‌లు వేసుకొని మాట్లాడుతూ కూర్చున్నారు.

"రేపు బొంబాయ్ వెళ్ళిపోతున్నాను వసుధా! మళ్ళీ బహుశా మద్రాసు ఇప్పట్లో రావడం కుదరక పోవచ్చు. థ్యాంక్యూ వెరీమచ్ ఫర్ యువర్ బ్యూటిఫుల్ డిన్నర్. ఇది నా చిరు కానుక కాదనకుండా తీసుకోవాలి" అంటూ ప్యాకెట్ ఒకటి వసుధ కివ్వబోతున్న కృష్ణతో

"ఇందుచేత ఇప్పించు కృష్ణా!" అని అతని సమాధానానికి ఎదురు చూడకుండానే

"ఇందూ! వసుకు బొట్టు పెట్టి ఆ ప్యాకెట్ యివ్వు" అంటున్న ప్రియాదేవి మాటలతో దిగ్గున లేచి కుంకుమ భరిణ పట్టుకొచ్చి కృష్ణ చేతుల్లోంచి ప్యాకెట్ అందుకొని బొట్టుపెట్టి వసుధ వళ్ళో పెట్టింది ఇందు.

"ఇప్పుడివన్నీ ఎందుకు కృష్ణా" అని మొహమాట పడుతున్న వసుధ వైపు నవ్వుతూ చూస్తూ.

"వసూ నీకు కృష్ణ లాంటి అన్నయ్య వుండి వుంటే ఎంత బాగుండునో! అని ఎన్నోసార్లు నాతో అన్నావు. కృష్ణ అకేషన్‌కు తగ్గట్లు అన్నలా నీకు బహుమతి తెచ్చాడు. మొహమాట పడకుండా తీసుకోమ్మా!" అంటున్న ప్రియాదేవి వైపు కళ్ళెత్తి చూసి వసుధ ప్యాకెట్ చైర్‌లో పెట్టి కృష్ణ వైపు నడిచి అతని కాళ్ళకు నమస్కరించింది.

వసుధ భుజం పై చేయివేసి పైకిలేపుతూ

"నాకో చక్కటి మేనల్లుడిని, త్వరలో అందించాలి వసూ" అంటూ నవ్వుతున్న కృష్ణ మాటలకు ఇందు కళ్ళు పెద్దవి చేసి వసుధ చేయి పట్టి తనవైపు లాగుతూ

"ఏమ్! వసూ! ఇంతటి శుభవార్త నాకు ఇంత వరకూ చెప్పలేదు కదూ. నాకంటే నీకు కృష్ణ ఎక్కువన్న మాట!" అంది చిరుకోపంగా

"అన్నమాటే! తమ్ముడి మాట లేదు. ఎంతయినా వదినకంటే ముందు తెలియాల్సింది అన్నయ్యకే కదా!" అంది వసుధ చిరునవ్వుతో

"అంతా తోడుదొంగలు" అని ఉడుక్కుంటున్న ఇందు బుగ్గను ముద్దు పెట్టుకుంటూ

"వసుధ యింకా వాళ్ళాయనకు కూడా చెప్పలేదమ్మా ఇందూ. నిన్న నాతోనే చెప్పింది. యిందాక మాటల సందర్భంలో కృష్ణతో నేనే అన్నాను" అంటున్న ప్రియాదేవి కాళ్ళకు వంగి నమస్కరిస్తున్న వసుధను పైకి లేపి నుదుట ముద్దుపెట్టుకుంటూ

"యిది ఈ ఆంటీ చిరుకానుక" అంటూ డైమండ్‌రింగ్ వసుధ వేలికి తొడిగింది ప్రియాదేవి.

"మరి నేనేమివ్వనే?" అంటూ దిగులుగా చూస్తున్న ఇందు దగ్గరగా జరుగుతూ

"నువ్వొకటీ కృష్ణ వొకటీ కాదుగా, నాదృష్టిలో మీయిద్దరూ ఒక్కటే. మీ బహుమతి ఒక్కటే నేను కోరుకుంటాను.

అదేవిటో యిప్పుడు చెప్పేది కాదు. మీ వివాహం అయిన తర్వాత కోరుకుంటాను. అది నువ్వు కాదనకుండా యిస్తే చాలు" అంటున్న వసుధ మాటల అర్థం చేసుకున్న ఇందు సిగ్గుగా తల వంచుకుంది. క్రీగంట ఇందును గమనిస్తున్న కృష్ణ ఇందు తన వైపు చూడగానే ఓ. కే. అన్నట్లు తల ఆడించి కన్ను గీటాడు.

"చాలా ప్రొద్దు పోయింది. యింక బయలుదేరుతాం వసూ!" అంటున్న ప్రియాదేవి దగ్గరకెళ్ళిన వసుధ.

"ఆంటీ! యింత విలువైన బహుమానం ఎందుకు తెచ్చారు! మీ అభిమానం ఆశీస్సులే నాకు పదివేలు" అంది.

"ఈ బహుమానం నీకంటే విలువైనది కాదమ్మా! స్నేహానికి అర్థం తెలిసిన నీలాంటి అపూర్వ రత్నానికంటే, నేనిచ్చిన రత్నం విలువైందికాదమ్మా! ఇందు పూర్వజన్మలో చేసుకున్న పుణ్య ఫలంగా నీలాంటి స్నేహితురాలు లభించింది" అంటున్న ప్రియాదేవి కంఠం రుద్ధమైంది. ఆమె మాట్లాడిన ఆ నాలుగుమాటల్లో విషయమంతా అర్థమైన వసుధ కళ్ళలోకూడా నీళ్ళూరాయి.

అప్పటికి కృష్ణప్రక్కన చేరిన ఇందు

"కృష్ణా! ప్యాకెట్‌లో వసుధకు ఏం తెద్దావ్?" అంది.

"శ్రీమంతానికి పుట్టింటివారు పెట్టే పట్టుబట్టలు, వాటితో రెండు బంగారు గాజులు" అని చిన్నగా ఇందు చెవిలో అప్పుడే లెక్కలు అడగటం మొదలుపెట్టావు ఏంటి కథ? రేపు పెళ్ళయిన తర్వాత ప్రతి నయా పైసా దేవిగారికిసిగే ఖర్చు పెట్టాలనరు కదా? అని అడుగుతున్న కృష్ణను మెల్లగా చేత్తో దూరంగా నెట్టింది. ఆంటీ చూస్తున్నారని సైగ చేస్తూ తనలో తనే నవ్వుకుంటున్న ఇందు పాదంమీద తన పాదం వేసి మెల్లగా నొక్కాడు కృష్ణ.

ఇందు శరీరం ఒక్కసారిగా జలదరించింది. విద్యుత్‌తరంగాలు శరీరమంతా ఒక్కసారిగా ప్రసరించినట్లనిపించింది. ఏమీ ఎరగనట్లు లేచి నుంచొని ఇన్‌షర్ సరి చేసుకుంటూ "ఆంటీ యింక బయలుదేరుదామా?" అన్నాడు.

"కృష్ణా! నువ్వు ఇందుని తీసుకెళ్ళి డ్రాప్ చెయ్! నేను యింటి కెళ్ళిపోతాను" అంటున్న ప్రియాదేవి కంఠంలో నీరసాన్ని గ్రహించిన కృష్ణ "అలాగే ఆంటీ! మీరు డ్రైవర్‌ను తీసుకొచ్చారా?" అని అడిగాడు. ఆమె ఒంటరిగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం యిష్టంలేక.

"నేను డ్రైవర్‌ను తీసుకురాలేదు కృష్ణా! యూ. క్యారీ ఆన్ నేనెలాగో మ్యానేజ్ చేసుకుంటాను"

"నో! అలాగైతే నేనూ ఇందూ వచ్చి మిమ్మల్ని డ్రాప్ చేస్తాం! ఆంటీ బయలుదేరండి" అంటున్న కృష్ణ కంఠంలో అభ్యర్థనతో కూడిన అధికారం ధ్వనించడంతో మారు మాట్లాడకుండా ప్రియాదేవి వాళ్ళతో బయలుదేరింది.

వసుధ దగ్గర సెలవు తీసుకొని, ప్రియాదేవినీ, ఇందూను తీసుకొని బయలుదేరిన కృష్ణ ముందు ప్రియాదేవిని, ఆమె ఇంటిదగ్గర దింపాడు.

"గుడ్‌నైట్ ఆంటీ! రేపు నాకు షూటింగు వుంటుందనుకుంటాను. మరో రోజు వచ్చి నీతో ఫుల్‌డే గడుపుతాను" అంటూ ప్రియాదేవి చేయి తన చేతిలోకి తీసుకొని ముద్దు పెట్టుకుంది ఇందు.

ప్రియాదేవి సన్నగా కంపించడం చూసిన కృష్ణ

"ఆంటీ! నేను పైకి వచ్చి మిమ్మల్ని దిగబెడతాను" అన్నాడు.

"నో నో! ఇప్పటికే చాలా లేటైంది. వెళ్ళండి కృష్ణా! ఇందు మళ్ళీ ప్రొద్దుటే షూటింగ్‌కు వెళ్ళాలి నథింగ్ టు వర్రీ! అంటూ తన భుజం తట్టి మెల్లెక్కి వెళ్ళిపోతున్న ఆ శ్రీమూర్తివైపు చూసిన కృష్ణ కళ్ళు చెమర్చాయి. తనని తాను స్వాధీనంలోకి తెచ్చుకుంటూ ఇందు ప్రక్కన కూర్చొని కారు స్టార్ట్ చేశాడు.

మౌనంగా ఏమీ మాట్లాడకుండా వున్న ఇందును చూసి "ఏయ్ వాట్ హాపెండ్ టు యూ మాట్లాడవేం?" అంటూ కుడిచేత్తో స్టీరింగ్ కంట్రోల్ చేస్తూ ఎడం చేయి ఇందు భుజంపై వేశాడు.

"మనసు మూగదైపోతోంది కృష్ణా! రేపే నువ్వు వెళ్ళిపోతావన్న విషయం తలచుకుంటే"

ఒక్క క్షణం నిశ్శబ్దం తాండవించింది యిద్దరి మధ్యా. "మాట్లాడవేం కృష్ణా!" కృష్ణ వేసిన ప్రశ్ననే ఇందు వేసింది. బీచ్ రోడ్డున సాగిపోతున్న కారు ప్రక్కకు తీసి సడన్‌గా ఆపేశాడు కృష్ణ

ఇందు ముఖాన్ని రెండు చేతుల మధ్యకూ తీసుకొని "ప్రియా! నీకు ఎన్నో విషయాలు చెప్పాలని వుంది కానీ....కానీ యిప్పుడేమీ చెప్పలేను. చెప్పే టైమ్ వస్తుంది...అప్పుడు అన్నీ ఏవీ వదలకుండా చెబుతాను. ఓ.కే. ధైర్యంగా వుండు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆత్మాభిమానాన్ని చంపుకోకు ప్రియా! ఆంటీవంటి వ్యక్తులు ఈ సమాజంలో చాలా అరుదుగా కనిపిస్తారు. నీలాంటి యువతులందరూ ఆమెను ఇన్‌స్పిరేషన్‌గా అనుకుంటే జీవితంలో చాలా విషయాలు తెలుసుకోవచ్చు"

"అవును కృష్ణా! ఆంటీ వ్యక్తిత్వం గురించి వింటుంటే చాలా విచిత్రంగా కనిపిస్తుంది. ఏ ఒక్కరి అండా లేకుండా ఆమె జీవితంలో యింతటి ఉన్నత స్థితికి రాగలిగిందంటే రియల్లీ సుపర్బ్! కానీ పాపం అంత వుండీ ఆమె ఒంటరిదని తెలుసుకుంటే బాధగా ఉంటుంది" మనస్ఫూర్తిగా అంటున్న ఇందు బుగ్గను ముద్దు పెట్టుకుంటూ.

"మనమంతా వుండగా ఆంటీ ఒంటరి ఎందుకౌతారు ప్రియా! అలా ఎప్పుడూ ఆలోచించకు ఊఁ. యింక యిప్పుడు మన ప్రోగ్రాం ఏంటో చెప్పు త్వరగా!

"ఇంకేం ప్రోగ్రాం స్వామీ! బుద్ధిమంతుడిలా నన్ను మా యింటి దగ్గర దింపేసి తమరు రూమ్‌కెళ్ళిపోతున్నారు. రేపు నేను ఎయిర్‌పోర్ట్‌లో నిన్ను కలుసుకోబోతున్నాను. "ఓకే మేడమ్ యాజ్ యు లైక్ అయితే చిన్న సవరణ. ఇప్పుడు నీకు అత్యంత యిష్టమైన ఐస్‌క్రీం యిప్పిస్తాను. అది తినేసిన తర్వాత నిన్నింటి దగ్గర దింపేస్తా. కానీ రేపు నువ్వు ఎయిర్‌పోర్ట్‌కు రావద్దు ఇందూ!"

"అదేం! ఎందుకని రావద్దు?" ఆశ్చర్యంగా అడిగింది ఇందు.

"నువ్వు ఎదురుగా కనిపిస్తుంటే నిన్ను వదిలేసి వెళ్ళాలనిపించదు ప్రియా" కృష్ణ కంఠంలో ధ్వనించిన ఆ భావం మధురంగా వినిపించిన ఆ పిచ్చిపిల్ల ఇందును పరవశింపజేశాయి. రెండుచేతులూ, కృష్ణ మెడపై హారంలా వేసి అతని గుండెల్లో తల దాచుకుంటూ.

"సరిగ్గా నాకూ అలాగే అనిపించింది కృష్ణా! నువ్వు వెళ్ళిపోతుంటే నేనూ పరుగెత్తుకొని నీతో వచ్చేస్తానేమో, ఎయిర్‌పోర్ట్‌లో అందరూ వింతగా చూస్తారేమో మనల్ని అనిపించింది" అంది కృష్ణ ఎదలోకి వొదిగిపోతూ గుసగుసగా

"అందుకే వాళ్ళందరికి టిక్కెట్టు లేని సినిమా చూపించడమెందుకూ నువ్వు రావద్దులే! నేను వెళ్ళిపోయేముందు ఫోన్ చేస్తాను. నువ్వు షూటింగులో వున్నా ఫోన్‌దగ్గరికి వచ్చి మాట్లాడుతావు కదూ?"

"అది నువ్వు చెప్పాలా? తప్పకుండా మాట్లాడుతాను యింక వెళదాం కృష్ణా! చాలా ప్రొద్దు పోయింది. అమ్మ వసు ఇంటికి ఫోన్ చేసినా చేస్తుంది. మనం వెళ్ళిపోయి చాలా సేపైందని వసు చెప్పిందంటే ఖంగారుపడుతుంది" అంటున్న ఇందును లేపి,

"నిన్ను నా గుండెలపై వుండకానే బండి తోలమనా! అదిగో పోలీసు మామగారు వచ్చేస్తున్నారు. ఇక్కడెందుకు ఆపారు? అంటూ వెధవ ప్రశ్నలన్నీ వేస్తారు వెళదాం. అంటున్న కృష్ణ గుండెలపై పిడికిలితో చిన్నగా దెబ్బవేసి


"ఈ గుండెలు గట్టివి కదా అండగా వుంటాయని నేననుకుంటుంటే ఎర్రటోపీకే అదిరిపోతున్నాయేంటి?" అంది చిన్నగా నవ్వుతూ

ఈ గుండెలు గట్టివనడంలో నీవెలాంటి సందేహం పడనవసరం లేదు. కాకపోతే వాళ్ళతో పోట్లాడి నువ్వు నా భార్యవనో, కాబోయే భార్యవనో కంఠశోష పెట్టాలి. ఈలోపు వాడు నీ ముఖం చూస్తే....చూసి గుర్తిస్తే అదో న్యూసెన్సు! ఎందుకు చెప్పు మనకు బాధ? సరేకానీ నీ ఆయిస్‌క్రీం షాపు దాటి వచ్చేశాం మాటల్లో పడి" అంటూ రివర్స్ చేయబోతున్న కృష్ణ చేయి పట్టుకొని ఆపుతూ "ఇప్పుడింక ఐస్‌క్రీం వద్దు కృష్ణా! వసూ చాలా పెట్టింది....అదే చాలా హాపీగా వుంది" అనడంతో కారు ఇందుప్రియ యింటివైపు సాగిపోయింది. కారు పోర్టికోలోకి ప్రవేశించగానే అన్ని బెడ్‌రూమ్స్‌లోను లైట్లు ఆరిపోయి వుండటం చూసింది. ఇందు కారు చప్పుడు విని తలుపు తీసి హాల్లో లైటు వేశాడు నాయరు. కారు దిగి ఇందు దగ్గరగా నడిచిన కృష్ణ


"మరి నే వెళ్ళి వస్తాను ప్రియా" అన్నాడు.

వర్షించడానికి సిద్ధంగా వున్న ఆ కళ్ళవైపు మరెంతోసేపు చూడలేక వెంటనే కారెక్కి స్టార్ట్ చేసిన కృష్ణవైపే చూస్తూ చేయి వూపింది ఇందు. ఆమె అలా చేయి వూపుతూనే వుంది నాయరు వచ్చి

"అమ్మా ళ్ళు వరింగగా?" అనడంతో ఈ లోకంలోకి వచ్చి మెల్లగా లోపలికి ప్రవేశించి తన బెడ్‌రూమ్‌వైపు సాగిపోయింది. (ఇంకా వుంది)



తెలుగు కళా సమితి (న్యూ జెర్సీ) చిన్న కథల పోటీలో రు. 200 గెలుచుకున్న రచన




మా రవి నుండి అటువంటి సమాధానం వస్తుందని నేను కలలో కూడా అనుకోలేకపోయేను. అందుకనే కొన్ని క్షణాలు నోటి మాట లేక నిశ్చేష్టుడనయిపోయేను.

వెధవకి నిండా పదిహేనేళ్ళు లేవు. అంతవరకు నేను చెప్పిన పనులన్నీ శిరసా వహించి చేసేవాడు. ఇంట్లోను వాళ్ళ అన్నలూ, అక్కలూ చెప్పిన పనులు అట్లాగే చేసేవాడు... ఎన్నడూ ఎదురు చెప్పకుండా, మరి ఇవేళ నా దగ్గరే వచ్చింది తిరకాసు.

పొద్దున్నే కాఫీ తాగేక, పేపరు చూడబోతూ సిగరెట్ పెట్టె తెరిచేను. సిగరెట్లు నిండుకున్నాయి. ఆఖరి సిగరెట్ వుదయాన్నే కాల్చేసినట్లు న్నాను. అందుచేత రవిని పిల్చి డబ్బు లిచ్చి ‘సిగరెట్ పెట్టె ఒకటి పట్టుకు రారా’ అన్నాను. వాడు నా మొహాన్ని ఒకసారి ఎగాదిగా చూసి, డబ్బుల్ని బల్ల పైన పడేసి, ‘సిగరట్లయితే నేను తేను. మరేదైనా కావలిస్తే చెప్పండి’ అన్నాడు. నేను నిశ్చేష్టుడనయిపోయను. ‘అదేమిట్రా, సిగరెట్స్ అయిపోయేయి, ఒక పెట్టె పట్టుకుని రా వెళ్ళి’ అన్నాను. ‘ఊహు. నిన్న సాయంకాలం తెస్తే అప్పుడే అన్నీ కాల్చేస్తే ఎట్లా? నేను తేను’ అన్నాడు మరో వైపు చూస్తూ.

“ఒరే! తల్లి తండ్రుల మాట, గురువు మాట శిరసా వహించాలిరా. టి.వి.లో రామాయణం చూస్తున్నావు కదా! దశరథుడు శ్రీరామచంద్రుడ్ని అడవులకి వెళ్ళమంటే నీలాగే వాదించేడా? మాట్లాడకుండా అడవికి వెళ్ళి పోలేదా?’ అన్నాను- యీ దెబ్బతో వాడు దోవకి వచ్చి నాకు సిగరెట్ పెట్టె తెచ్చి ఇస్తాడనే ఆశతో. “మీరేం చెప్పినా చేస్తా! సిగరెట్లు మాత్రం తేను, అంతే.” అంటూ అవతల గదిలోకి వెళ్ళిపోయేడు.

వాడు బుద్ధిమంతుడే! కాదనను. రాత్రంతా దగ్గుతో, ఆయాసంతో బాధపడడం చూసేడు. ఊపిరి అందకపోతే విసన కర్ర పుచ్చుకుని పది నిమిషాలు పైగా విసిరేడు పాపం! నా మంచికోసమే ఆ సిగరెట్లు తేనన్నాడు వాడు. కానీ యిప్పుడు మరి మార్గమేమిటి? పెద్ద వాడిని తెమ్మంటే మండి పడతాడు.

నాలుగు రోజుల క్రితం ఆయాసం ఎక్కువయి కిందా మీదా అయిపోతే ఆఫీసుకి వెళ్ళేవాడు ఆగిపోయి, డాక్టర్ దగ్గరకి పరుగెత్తి, దగ్గరుండి పిల్చుకొచ్చి, డెరిఫ్లిన్ ఇంజక్షన్ ఇప్పించి, అప్పటికి గండం నుంచి బయట పడేసేడు. అప్పుడే డాక్టర్ గట్టిగా చెప్పేడు, సిగరెట్లు పూర్తిగా మానెయ్యాలండీ! లేకపోతే ఈ వ్యాధి దగ్గదు. మీ వూపిరితిత్తులు ఇప్పటికే బాగా దెబ్బ తినేసేయి. ఈ ఇంజక్షన్లు యివి- తాత్కాలిక చికిత్స మాత్రమే. యోగాసనాలు వేస్తూ, బలమైన ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా సిగరెట్ల జోలికి పోగూడదు. ఆపైన మీ ఇష్టం’ అని హెచ్చరించి వెళ్ళి పోయేడు. ఆ డాక్టర్ అటు వెళ్ళగానే “విన్నావుగా! రాత్రింబవళ్ళు ఆయాస పడుతూ, దగ్గుతూ నువ్వు గాభరాపడి, మమ్మల్ని గాభరా పెట్టేస్తే ఎట్లా? ఆ సిగరెట్ల వల్ల కేన్సర్ వస్తోందని డాక్టర్లు పేపర్లనిండా గోల పెడ్తున్నారు. కేన్సర్ వల్ల చనిపోయే వాళ్ళల్లో 35% వూపిరి తిత్తుల కేన్సర్ వల్లనని కూడా అంటు న్నారు. అందుచేత నీ వూపిరి తిత్తులు ఇంకా పాడవకుండా వుండాలంటే సిగరెట్లకి ఈవేళ నుంచి వుద్వాసన చెప్పెయ్యి. పెద్దవాడివి- అన్నీ నీకూ తెల్సు. నేను నీకు చెప్పవలసిన వాణ్ణి కాదు. నీ కోసం కాకపోయినా, ఇంకా నిన్ను ప్రేమించే నీ పిల్లల కోసమైనా ఆ పాడు అలవాటు మానెయ్యి నాన్నా” అంటూ కన్నీళ్ళు తుడుచుకుని, నిలబడలేక వెళ్ళిపోయేడు.


అవును. వాళ్ళు చెప్పినవీ, డాక్టర్ చెప్పినవీ అన్నీ నిజమే. కాదనను. కానీ నేను ఈ దురలవాటుకి బానిసని. శరీరం, ఆత్మ కూడా అమ్ముకున్నాను ఈ అలవాటుకి. దీన్ని వదల్చుకోవాలని వ్యర్థ ప్రయత్నాలుచేసి, నిరాశతో, లొంగిపోయిన వాళ్ళే నేను. అది లేకపోతే తోచదు. ఆనందంగా వున్నా, విచారంగా వున్నా మూడ్ బాగా వున్నా, లేకపోయినా చప్పున సిగరెట్ వెల్గించాల్సిందే. ఏ గొప్ప ఆలోచన రావాలన్నా, ఏ మంచి పని చెయ్యాలన్నా చేతిలో సిగరెట్ ఎర్రగా కాల్తూ వుండాల్సిందే. కణ కణ మండే ఆ సిగరెట్ని ఒక్క గుక్క పీల్చి వదిల్తే ఎంత హాయిగా వుంటుందో ఎట్లా చెప్పను? చలి కాలంలో గానీ, వేసవిలో గానీ, గుండె నిండా నిండిన ఆ పొగ ఎంత ఆనందాన్ని, ఎంత మాధుర్యాన్ని ఇస్తుందో, ఎన్ని ఆలోచనల్ని ప్రేరేపి స్తుందో, ఎంత శాంతిని యిస్తుందో ఎట్లా చెప్పను?

అది లేకపోతే పిచ్చెత్తినట్లు వుంటు టుంది. ఏ పనీ చెయ్యబుద్ధి కాదు. స్తబ్దుగా కూర్చుండిపోవలసింది. నిర్జీవంగా, నిస్తేజంగా వుంటుంది. చెప్పలేని దిగులు. మోయలేని బరువు మనస్సు నిండా. ఎంత నిస్సారం ఈ జీవితం అనిపిస్తుంది. ప్రేమించే మనుషులపైన కూడా కోపం. లోకంపైన రోత. శబ్దాలు భరించలేం. అన్నం రుచించదు. సంగీతం సహించదు. ప్రపంచానికే పిచ్చి పట్టిందా అనిపి స్తుంది.

“నాన్నా! ఇవ్వేళ నుంచి టైపు నేర్చుకోనా?” అన్నది మా అమ్మాయి శారద వచ్చి భయం భయంగా చూస్తూ.

ఏం చెప్పను? నేర్చుకుంటే నాకేం? నేర్చుకోకపోతే నాకేం? నా బాధ ఎవ్వరూ అర్థం చేసుకోరు. ఎవ్వరికీ అక్కర్లేదు. దానికి టైపు నేర్చుకోవడం ముఖ్యం. నాన్న ఎందుకు అట్లా దిగాలుగా వున్నాడు అని ఎవ్వరూ ఆలోచించరు? ఈ కాలం పిల్లలు ఎంతగా ఎదిగిపోయేరు. ఎవరి స్వార్థం వాళ్ళది. ఇంకోళ్ళ గొడవ, బాధ ఎవ్వరికీ పట్టదు. కాస్సేపున్నాక రవి గాడే వచ్చి పాలిటెక్నిక్ అప్లికేషన్ ఫారం కోసం డిమేండ్ డ్రాఫ్టుకి 10 రూ.లు కావాలంటాడు. నిన్న అడిగితే యివ్వాళ చూద్దాం అన్నాను. అడగనీ చూద్దాం, సరైన సమాధానం ఇస్తాను. కోపంతో కుతకుతలాడిపోతోంది మనస్సు. ఇంత బతుకూ బతికి, ఇంత సంపాదించి, ఇన్నాళ్ళు ఈ పిల్లల కోసం ఇంత శ్రమించి, ఈనాడు రిటైరు అయ్యి, హాయిగా వుండాలంటే కూడా లేదు. ఒక్క సిగరెట్... వెధవది, ఒక్క సిగరెట్కి నోచుకోలేదు ఈ ప్రాణం. ఛ, ఏం బ్రతుకు! అసలు ఈ అలవాటు చేసిన వెధవని అనాలి. ఎట్లా అయిందో ఈ అలవాటు... 40... వుహూ... 50, వుహూ... 52 ఏళ్ళ క్రితం వెతకాలి... నేరస్థుడి కోసం.

అప్పుడు 12 ఏళ్ళో, 13 ఏళ్ళో... అంతే. అవి ధనుర్మాసం రోజులు. తెల్లారే లేపి మా అమ్మ నన్నూ, మా తమ్ముణ్ణీ గుడికి పంపేది. ప్రక్కింటి సింగ్, వాడి తమ్ముడు, ఎదురింటి శర్మ, వాడి చెల్లెలు అంతా సిద్ధంగా వుండేవారు. గజగజ వణికించే చలి. పొగ మంచు. అయిదు అవ్వకుండానే లేచి అంతా కలిసి కబుర్లు చెప్పుకుంటూ వాసు దేవాలయం చేరేవాళ్ళం. పూజ అయ్యే వరకు ఆగి నైవేద్యం పెట్టేక, పంచి పెట్టే ప్రసాదం కోసం లైను కట్టి నిలబడేవాళ్ళం. పూజారి గారు పట్టు పంచెతో పళ్ళెంలోని ప్రసాదం- (అది ఒక రోజు చక్రపొంగలి, మరో రోజు పులిహోర, మరో రోజు దద్దోజనం- అయ్యేది) అందరికీ బాదం ఆకుల్లో పంచేవారు. కొంచెంగా పెట్టినా, ఎంత రుచిగా వుండేదో ఆ ప్రసాదం. ఆ ప్రసాదం తినేసి కోనేరులో చేతులు కడుక్కుని ఆడుకుంటూ, పాడుకుంటూ ఇళ్ళకు




మనుష్యుల మనస్సులు మహా విచిత్రంగా వుంటాయి. "—భగవంతుడు పాపుల్ని శిక్షిస్తాడు, పుణ్యాత్ముల్ని రక్షిస్తాడు-" అని చెప్పిన రోజుల్లో "-మనని ఎలాగూ రక్షించడు గదా-" అనుకుని పాపాలే చేశారట పాపులంతా.

"—పాపులను రక్షించుటయే దేవుని పని-" అని చెప్పిన రోజుల్లో, "-పాపుల్ని రక్షించేటట్లయితే, మనం పుణ్యాలు చెయ్యడం ఎందుకు దండగ?-" అనుకుని పుణ్యాత్ములు కూడా పాపపు పనులే చెయ్యసాగారట.

ఇది గమనించిన ఒక అభినవ మత రాజాచార్యుడు- పాపపుణ్యాలు గురించి, స్వర్గ నరకాల గురించి ప్రజల్లో సరైన అవగాహన తేవాలని బయల్దేరాడు.

ఒక అరటి తోట దగ్గర నిలబడి ఉపన్యాసం మొదలెట్టాడు. పడగెత్తిన పాములా, తోక ఎత్తి ఎద్దులా విజృంభించాడు. వందల మంది గుమికూడారు. ఇసక వేశాడు అ.మ.రా.చార్యుడు. రాలడం లేదు. మరి కొంచెం వేశాడు. ఊహు! ఏమీ రాలడం లేదు. ఇసక వేసిన కొద్దీ జనాల తలలు కనిపించడం లేదు. రాలని ఇసక, జనాల తలల మీదే వుండిపోతోంది. అంతా ఇసకే! తలలు కనిపించడం లేదు.

మైకు లేకుండానే మైకంలో పడ్డాడు. అ.మ.రా. చార్యుడు," బిడ్డలారా! పుణ్యానికి స్వర్గం! పాపాలకి నరకం! పుణ్యాలు చెయ్యండి. స్వర్గం లభించడమే కాక నరకం నశిస్తుంది.

"స్వర్గం ఎలా వుంటుందనుకుంటున్నారు? ఎప్పుడూ చల్లని చందమామ వుంటాడు. నక్షత్రాలు చేతికందుతూ, పువ్వుల్లా మెరుస్తూ వుంటాయి. కమ్మని పూల వాసనలు మత్తెక్కిస్తూ వుంటాయి. అందరూ జంట జంటలుగా, జలకాలాడుతూ విహరిస్తూ వుంటారు. చిలకలు, గోరింకలు, నెమళ్ళు, కోయిలలు- కమ్మని సంగీతం వినిపిస్తూ వుంటాయి. క్రింద నేల వుండదు. ఆకాశమే అద్దంలా మెరుస్తూ వుంటుంది. అందమైన మీ ఆకారాలు అందులో ప్రతిఫలిస్తూ ఆహ్లాదకరంగా వుంటాయి. అర్థమైందా?" అని అరిచాడు ఆచార్యుడు.

అర్థమైంది అన్నట్టుగా ఇసక దిబ్బ కదిలింది.

"అయితే, వెంటనే స్వర్గానికి వెళ్ళదలుచుకున్న వాళ్ళు చేతులెత్తండి" అన్నాడు.

సగం దిబ్బలోంచి చేతులు పైకి లేచాయి. పరిశీలించాడు అ.మ.రా. చార్యుడు. ఇంకా సగం మంది చేతులెత్తాలి. — వీళ్లకి స్వర్గం గురించి చెప్పకూడదు, నరకం గురించి కొంచెం వర్ణిస్తే చాలు! దెబ్బకి చేతులెత్తేస్తారు-" అనుకుంటూ అటు పడగా, ఇటు తోకా రెండూ ఎత్తేశాడు.

"బిడ్డలారా! ఖబడ్దార్! నరకం అంటే ఏమిటనుకుంటున్నారో? డొక్క చిరిగిపోతుంది. ఎండా, వెన్నెలా ఇలాటి వేమీ ఉండ వక్కడ! అన్నీ మంటలే! నేల, ఆకాశం వుండదు. అన్నీ ముళ్ల కంపలే!

"మురికి కాలవలు, పెంటకుప్పలు, చెత్త దిబ్బలే నివాసాలు! ఇప్పుడు మాత్రం చెత్త దిబ్బల్లో కాక మహా భవనాల్లో నివసిస్తున్నామా అని అనుకో కండి! మీ ఇళ్ల దగ్గర వున్న చెత్త దిబ్బల్లో, మురికి కాలవల్లో వున్నది చెత్తా, మీ మురికే నరకంలో అందరి మురికీ అందరి చెత్తా వుంటాయి. రాజకీయ నేతల మురికీ, చెత్తా కూడా అందులోనే వుంటాయి. జాగ్రత్త!

"అంతా చీకటి! ఎటు పారిపోవాలో తెలీదు. ఎటుపోయినా, తేళ్ళూ, మండ్ర గబ్బలూ, జెర్రులూ కుట్టేస్తూ వుంటాయి. నరకం నరకం అంటూనే నరక భటులు మన్ని పట్టుకుని నరికేసి, శూలాలకి గుచ్చేస్తారు. సలసల కాగే నూనెలో వేయిస్తారు. నిప్పుల్లో కాలుస్తారు.

కాబట్టి మిరిప్పుడేం చేస్తారు? పుణ్యాలు చేస్తారు. పుణ్యాలు చెయ్యండి. నరకం నశిస్తుంది. స్వర్గం లభిస్తుంది. అర్థమైందా?" నరిచాడు ఆచార్యుడు.

దిగ్భ్రాంతి చెందిన ఇసక దిబ్బ కదల్లేదు. "ఇప్పుడు నాతో స్వర్గానికి రాదలచుకున్నా వాళ్లంతా చేతులెత్తండి" అన్నాడు ఆచార్యుడు.

దెబ్బకి దెబ్బ దిబ్బంతా అరగజం ఎత్తుపైకి లేచింది. ఇసక దిబ్బ చివర్న ఈత చెట్టులాగా, దూరంగా వున్న ఓ ముసలాయన చెయ్యి ఎత్తలేదు. దిబ్బ మీంచి అమాంతం అక్కడికో దూకు దూకాడు ఆచార్యుడు.

"ఏం! ఏం! నీకు స్వర్గానికి వెళ్ళాలని లేదా?" గర్జించాడు.

"ఎందుకు లేదు? ఉంది" అన్నాడు భయం భయంగా లేచి నిలబడ్డ ముసలాయన. మరైతే చెయ్యెత్త లేదేం?" గద్దించాడు అ.మ.రా. చార్యుడు.

"తమరి ధోరణి చూస్తే, ఇప్పుడే స్వర్గానికి పంపించేటట్టున్నారండి. నాకిప్పుడప్పుడే రావాలని లేదు. ఈళ్ళందర్నీ తీసుకుని ముందు తమ రెల్లండి. నేను తర్వాత తీరుబడిగా వస్తాను." అని వెనక్కి తిరిగాడు ముసలాయన.

ఒక్క దొప్ప మాత్రమే విడిచిన అరిటి పువ్వు— ఎత్తుగా ముక్కు మాత్రమే కనిపించేట్టు తలవెనక్కి వంచి, నాలిక బయటపెట్టి ఎక్కిరిస్తున్న ముఖంగా వుంది.

——విశ్వనాథ పావనిశాస్త్రి


---

"క్షోభ" — ముగింపు

వచ్చే వాళ్ళం. ఇట్లా 'వైకుంఠ ఏకాదశి భోగి' వరకు జరిగేది. భోగి రోజు మహా గొప్పగా వుండేది. ప్రసాదం తినేసి రోడ్డు మధ్య కాలుతూన్న కట్టెల వద్ద (భోగి మంటలు) చలికాగే వాళ్ళం. ఇదే సందని కొందరు నీళ్ళ బిందెలుఅక్కడ వేడి చేసుకునేవారు. సరిగా ఈ సమయంలోనే సింగ్ గారుచలి కాగుతూ జేబులోంచి బీడీ తీసి మంటలో ముట్టించి, నోట్లో పెట్టుకుని పీల్చి పొగ వదిలేడు. ఆశ్చర్యంతో నోరువెళ్ళ బెట్టుకుని. నేను చూస్తూ వుంటే అక్కడే ఎదురింటి గోడకి వున్న ఎండిన ఆనపపాదు కాడ నకటి విరిచి ఇచ్చి కాల్చి పీల్చమన్నాడు నాతో. కాల్చి పీలిస్తే, నోరు చుర్రుమన్నది. అవతల పారేసేను. వాడు నవ్వి మర్నాడు, వాళ్ళ మావ జోబీలోంచి ఒక బీడి ఎత్తుకొచ్చి నాకు యిస్తానన్నాడు. మర్నాడు గుడి నుంచి వస్తూ మొదటిసారిగ కాల్పించేడు నాతో బీడిని. అదీ నా మొదటి అనుభవం. ఆ తర్వాత 6వ తరగతిలో మళ్ళీ ఇంకో మిత్రుడు ప్రోద్బలంతో సిగరెట్ కాల్చడం... అప్పుడేమీ ఆనందం లేదు ఆ అనుభవంలో. తర్వాత తర్వాత నాటకాలు ఆడేప్పుడు, నవలలు చదివేప్పుడు, పరీక్షలకి రాత్రుళ్ళు మేల్కొనలసి వచ్చినప్పుడు, పార్టీల లోను, ఆఫీసు పని ఎక్కువైనప్పుడు, తోచినప్పుడు, తోచనప్పుడు, వ్యసనానికి బానిస అవ్వడం అట్లా క్రమక్రమంగా ఆ సింగ్ గాడి దయ వల్ల జరిగింది.

"ఏం నాన్నా?" అన్నది అమ్మాయి మళ్ళీ హెచ్చరికగా. పాపం దాని తప్పేం వుంది. 'అట్లాగే నేర్చుకోమ్మా' అన్నాను ఆలోచనలో మంచి యువతల కొచ్చి.

దూరంగా రవి నిలబడి వున్నాడు. చేతిలో సిగరెట్ పెట్టె. ఎప్పుడు తెచ్చేడో పాపం... నేను చూడనే లేదు. బల్ల పైన పెట్టే, మాట్లాడక వెళ్ళిపోయేడు అవతలకి. పాపం నా మానసిక క్షోభ చూడలేకపోయినట్లు న్నాడు. కాఫీ, నేనిట్లా సిగరెట్లు కాలుస్తూ, రాత్రింబగళ్ళూ రొప్పుతూ, దగ్గుతూ చిక్కి శల్యమైపోతూ, రాత్రిళ్ళు నిద్ర పట్టక అవస్థ పడుతూ, ఎక్కడికీ కదలలేక పంజరంలోని పక్షిలాగ ఈ గదిలోనే సిగరెట్ పొగల మధ్య కమిలిపోతూ, కృశించడం వాళ్ళు చూడగలరా? ఇంత మంది పిల్లల్ని, బంధువుల్ని, మిత్రుల్ని మానసిక హింసకి గురి చెయ్యకుండా మానే ప్రయత్నంలో ఆ పడే హింస ఏదో పడితే నేను ఒక్కణ్ణే పడడం మంచిది కాదూ? అవును. అదే మంచిది. ఆరు నూరైనా అదే మంచిది. అట్లాగే చెయ్యాలి. సిగరెట్ పెట్టెను తీసుకుని, నెమ్మదిగా లేచి కిటికీ లోనుంచి బయటకు విసిరివేసి- ఓ నిట్టూర్పు విడిచి దినపత్రిక అందుకున్నాను. ●



## దృక్కోణాలు

జీవితం: రెండు నిద్రల మధ్య నడిచే అలజడి,
ఏదో ఒక దాన్ని పొందాలని పడే ఆరాటం

వెలుగు: ప్రభాత ప్రదోషాల మధ్యజ్వలించే మెరుపు,
రెండు రాత్రిళ్ళ మధ్య, కదిలే చేతనావస్థ

ఆనందం: దుఃఖం అంతరించాక పొందే అనుభవం,
దుఃఖానికి ముందున్న స్థితి

శాంతి: సంఘర్షణ అంతరించాక పొందే మనోస్థితి,
సంఘర్షణకి ముందున్న స్తబ్దతావస్థ

ప్రేమ: రెండు హృదయాల మధ్య స్పందన,
రెండు కామతప్త శరీరాల తాకిడిలో
ఉద్భవించే చలనం

ధర్మం: మనిషి స్వార్థంపైన మానవత్వపు విప్లవం,
వ్యక్తి స్వాతంత్ర్యం పైన సమాజ నియంత్రణ.

అహింస: హింసతో పోరాడే ఆయుధం,
మనిషి- జంతు ప్రవృత్తికి అసహజం

——డా. జి.ఆర్. క్రిష్ణ

*WE ARE PLEASED TO ANNOUNCE THAT.....*

# MRS. AMBA RAO

An accomplished Veena Artist started giving Classes in New Jersey on Saturday and Sunday.

*For Information Please Call:*

**718-463-5472 (NY)**

**201-464-4159 (NJ)**



Mrs. Amba Rao has been teaching Veena for the last 10 years in New York City. She has given numerous performances in the tri-state area. She is an active social worker in our community.

## *The Fastest Way For Your Savings To Grow...*

**Earn highest interest**

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

**Fast, efficient service**

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

**It's easy to bank with SBI**

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

**You can benefit by banking with SBI**

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# పాపం.... పసి బిచ్చగాడు

—జయంతి

అసలే అది వేసవికాలం. మిట్ట మధ్యాహ్నం. రోహిణికార్తె. ఎండ నిర్దాక్షిణ్యంగా నిప్పులు చెరిగి పోస్తోంది. ఆ ధాటికి తట్టుకోలేక కుతకుతలాడిపోతూ పొగలు, సెగలు పైకి ఎగజిమ్ముతోంది నల్లని తారురోడ్డు.

అదొక మహానగరం నడిబొడ్డేమో... మహా రద్దీగా వుంది. ప్రక్కనే వున్న ఓ బస్టాపులో సకాలంలో రాని సిటీ బస్సుల కోసం పడిగాపులుకాస్తూ, ఇసుక పొయ్యిలో పేలాల్లా ఫెళఫెళ లాడిపోతున్నారు 'సిటీ' జనులు ఉస్సురంటూ.

వాళ్ళ ముందు నిలబడి "అయ్యా ధర్మం.. అమ్మా ధర్మం" అని చేయి చాచి యాచిస్తున్నాడు ఓ ఆరేళ్ళ పసి బిచ్చగాడు ఏ ఆచ్ఛాదనా లేని తన ఆకలి కడుపును చూపిస్తూ. ఏ తండ్రి పుణ్యం వల్లనో, ఏ తల్లి కడుపులోంచి వూడిపడ్డ పాపమో ఏమో గాని, పాపం... ఉదయం నుండీ ఎండలో బడి 'ధర్మం' కోసం నినదిస్తున్నాడు విసుగూ, విరామం లేకుండా.

అయినా, ఏ ధర్మ ప్రభువు వాడి మీద ఇంత జాలి చూపించలేదు. ఒక్క నయాపైసా 'ధర్మం' వాడికి దక్కనీలేదు.

పైన నెత్తి, కింద కాళ్ళూ, లోన కడుపూ మాడుతున్నా అదే పనిగా, పేగులు తెగిపోయేలా అరుస్తున్నాడేమో... అరచి అరచి... గొంతెండిపోయింది వాడికి.

గ్రుక్కెడు మంచి నీళ్ళు గొంతులో జారితే గాని గొంతు సెగలని పరిస్థితి. ప్రక్కనే వున్న వీథి పంపు దగ్గర కెళ్ళి కుళాయి తిప్పి చూశాడు ఆశగా. అందులోంచి నీళ్ళు రాలేదు.

నీరసంగా వెనుదిరిగి, బస్టాపుకి మరో వైపున వున్న చలివేంద్రం ముందు నిలుచుని మంచినీళ్ళు కావాలని సైగ చేశాడు మాట్లాడే ఓపిక లేక. పది పైసలిస్తేనే గాని మంచినీళ్ళు ఇవ్వనన్నాడు 'చలివేంద్రం' మనిషి. పాపం. వాడు మాత్రమేం చేస్తాడు. దేశంలో నీటి దరిద్రం కూడా!

నిరాశగా, నిస్సత్తువగా, నిస్పృహగా వెనుదిరిగిన వాడి కళ్ళకి దూరంగా నల్లని తారు రోడ్డు మీద తళ తళా మెరుస్తూ కనిపించిందో వస్తువు.

ఆశతో వాడి కళ్ళు మెరిశాయి. ఆనందంతో వాడి గుండె ఉప్పొంగిపోయింది. ఉత్సాహం ఉరకలు వేసింది. అంత వరకూ వాడిలో ఆవహించిన నీరసం, నిస్సత్తువ, నిస్పృహ ఒక్కసారి ఎగిరిపోయాయి. వడివడిగా అడుగు వేశాడు.

వాడికి వచ్చిపోయే వాహనాలు... రణగొణ ధ్వనులు ఏవీ వినిపించడం లేదు. వాడికి కనిపించేదల్లా నల్లని తారు రోడ్డు మీద తళ తళా మెరిసే వస్తువు... వినిపించేదల్లా గ్రుక్కెడు మంచినీళ్ళ కోసం వాడి ఆత్మ చేసే ఘోష.

ఎలాగైతేనేం రోడ్డు మధ్యనున్న ఆ తళ తళ మెరిసే వస్తువును సమీపించాడు. దాన్ని చేజిక్కించుకున్నాడు. ఏదో తెలియని తృప్తి... ఆనందం... ప్రపంచాన్నే జయించినంత సంబరం చోటు చేసుకున్నాయి వాడి మనసులో. విజయ గర్వంతో వెనుదిరిగాడు.

ఇప్పుడు వాడి కళ్ళకి కనిపించేది చలివేంద్రం... గ్లాసుడు మంచినీళ్ళు. ఈ రెండూ తప్ప మరేమీ వాడికి కనిపించడం లేదు. వడి వడిగా చలివేంద్రం వైపు అడుగు వేశాడు.

అంతలోనే అశనిపాతంలా దూసుకొచ్చింది ఓ బస్సు. కెవ్వుమని కేక వినిపించింది. 'కీచ్' మంటూ మూలుగుతూ ఆగిపోయింది బస్సు.

డ్రైవరూ, కండక్టరూ కంగారుగా బస్సు దిగారు. వారిద్దరినీ అనుసరిస్తూ బస్సులోని జనం కూడా దిగారు "ఏక్సిడెంట్... ఏక్సిడెంట్" అంటూ.

నల్లని తారు రోడ్డు మీద ఎర్రని నెత్తుటి మడుగులో అచేతనంగా చచ్చి పడివున్నాడు ఆరేళ్ళ పసి బిచ్చగాడు. వాడి కుడి అరచేతిలో తళతళా మెరుస్తున్న వస్తువు మీద పడ్డాయి అందరి కళ్ళు.

"గుంట వెధవ... వెధవ ముష్టి పది పైసల కోసం ప్రాణం పోగొట్టుకున్నాడు. ఇలాంటి దరిద్రపు వెధవులున్నంతకాలం ఈ దేశంలో ఏక్సిడెంటులు జరుగుతూనే వుంటాయి. ఈ దేశం మరి బాగుపడదు" అన్నాడొక ధనిక వర్గపు మేధావి.

"అవును... నిజమే. ఈ దేశం బాగుపడదు" అంటూ తలలూపారు అక్కడ చేరిన గొర్రెల మంద లాంటి జనం. ●





తెలుగు కళా సమితి, స్వ్యాజెర్స్ కార్టూన్ల పోటీలో

రూ. 50/- బహుమతి పొందిన కార్టూన్లు






అదృష్టం మానవుల్లో మార్పు తీసుకురాదు. వారి అసలు రంగులు వెలికి తెస్తుంది.

- రికోబోనీ

మూర్ఖుల నుంచి ప్రశంసలు పొందటం కన్నా బుద్ధిమంతులచే తిట్లు తినటం మిన్న.

- షేక్స్పియర్

ఎదుటివారి ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కించపరచనంత కాలం నీవు మంచి వాడవే!

- బ్రూరే

రాజకీయ నీచుడికి కులతత్వమే మొదటి తరుణోపాయం .

- జేమ్స్ బాస్‌వెల్

సేకరణ: పి.శాంతి, విజయవాడ

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:

1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

*********************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*********************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

INDO PAK GROCERIES

(An Indian Grocery Store in Parsippany Area)

FULL LINE OF INDIAN GROCERY
FRESH VEGETABLES EVERY WEEK

AND

VIDEO MOVIES: Telugu,
Tamil, Hindi &
Malayalam

*********************************************
OPEN SEVEN DAYS A WEEK
*********************************************

Store Hrs: Mon to Sat: 9.30 AM to 7.00 PM
Sun : 9.30 AM to 2.30 PM

+++++++++++++++++++++++++++++++++++++++++++++

GREEN HILL SHOPPING CENTER
C/O CARD & GIFT BOX
160 PARSIPPANY ROAD
PARSIPPANY, NJ 07054

(201) 887-4777

**Sari Emporium**

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

# Telugu Association of North America, Inc.

A NON PROFIT ORGANIZATION OF TELUGU ASSOCIATIONS ESTABLISHED: 1978

P.O. BOX 1827, Troy, Michigan, 48098 USA


## *THE FIRST MISS TELUGU AMERICA & MISTER TELUGU AMERICA PAGEANT*

Applications are invited from the eligible candidates for the First Miss Telugu America and Mister Telugu America Contest to be held during the Third TANA Youth Conference, Summer 1990, St. Louis, MO. The purpose of the Pageant-Contest is to recognize the all-around merit and talents of Telugu Youth of North America and to establish them as Model Telugu Youth for others to emulate and follow and also to inculcate Telugu Culture and Awareness among them.

**Rules & Regulations:**

**Eligibility:**

a. Contest is open to all never-married (and winners should remain so till the next contest) youth between 17 and 21 years on May 31, 1990.

b. Should have stayed for 10 years in USA & CANADA and continuously for one year (except for absences totalling 120 days) prior to May 31, 1990.

c. At least one of the ancestors should be of Telugu origin.

d. Should have at least a "B-" average for two years prior to May 31, 1990.

**Judging:**

**By Nine Judges in the following categories:**

1. Academic, Extra Curricular (School), Community & Social Activities, Telugu reading, writing and speaking and translating skills.
2. Indian and Western Dresses
3. Talent - Indian Fine Arts-Dance, Music, Instruments, Speaking, Acting etc.
4. Talent - American or Middle Eastern Fine Arts (No belly dancing).
5. IQ and Poise: Extemporary answers to questions. Poise & Social Behaviour.

**How to Apply:** By sending $5.00 (will be deducted from the registration fee of $25.00 for the contest) and a request for application.

**Dates:** Request for application: April 15, 1990.
Final Entry: May 31, 1990.
Contest: Summer 1990.

**Where to Apply:** Dr. Kidambi Raghunath, Chairperson, MTA Pageant, 1 Woodlake Drive, Piscataway, NJ 08854.

**For Information:** Dr. Raghunath (201) 463-0876, Dr. P.S. Rao Co-Chair, (914) 624-8393, Ms. Rupa Chary (419) 382-0566, Mr. Raja Karanam (215) 887-5363, Ms. Aruna Patibandla (619) 324-6350, Mr. Srinivas Polavarapu (201) 808-3323, Ms. Sai Rani (617) 862-4587, Ms. Srilata Rao (201) 755-7512, Mr. Krishna Vemuri (201) 249-8468, Dr. S.N. Nallamothu (313) 851-7037.

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. Soap is defined as a compound of oil or fat with alkali, used in washing; Detergent is defined as a cleansing substance. Detergents could be soaps or non soapy detergents (NSD)- to put it more properly, the key to all detergent action is, surfactant, which could be either a soap or a non soapy material. made mostly nowadays from petroleum byproducts. NSD is not a good detergent compared to soap, but recent advances in technology made thembest
2. Soaps are salts of mixed fatty acids, and they are prepared mainly by reacting fats with caustic alkali (saponification) and this was known in Middle East for at least 5000 years. The art of using soap for body cleaning was brought to Europe in 600 BC. First crude soaps were made in Italy around 600 A.D. Spain used olive oil, instead of the usual mixture of animal fats and vegetable oils and produced fine soapsat the turn of the first 1000 A.D The problem with vegetable oils, which produced soft soaps, was rectified when hydrogenation was invented. The French perfected perfumed soaps.
3. Home made soaps 'came' along with the people who came to the New World. In colonial America people saved all household fats and greases, boiled them together with lye, to make a yellow soaps. Detergents came later on, when chemists were looking for cheaper soap-substitute which is much less foamy.. The average American uses about 25 lbs of soap a year.
4. The key to all detergent action is surfactant, which modifies the surface quality of the water by weak^en^ing the forces between water molecules. This makes the dirt and other unwanted material, including bacteria to float up from where they are sticking. There are 2 kinds of surfactants : soaps,made from fats, and non soapy detergents (NSD). Either way, a surfactant in water removes the dirt etc by wetting action, emulsifying action and dispesing action, while some soaps have stabilisation action by forming suds with soils which do not dissolve in water. Agitation, squeezing, rubbing etc help to loosen the dirt and grease so that it can float off in water.
5. Soaps form insoluble scums with calcium salts in hard water, while detergen form soluble salts with calcium and do not form scums. The surfactant of soap is far superior and lather producing than any surfactant of NSDs, but cost as well as scum formation with calcium limits the use of soap to human skin, especially with good water (not hard water).
6. Commercially, soaps are manufactured by one of the two common methods: the old Kettle method and the modern Continuous processes. To go into the details, is beyond the scope of this small monograph. Ingridients are same : animal fat or vegetable fat against alkalies. Some use tallow, some use beef fat, some hydrogenated vegetable oils on one side, while some use sodium hydroxide, potassium hydroxide, potash or some other alkali. They are boiled at high pressures and temparatures and produce is siphoned off.
7. Final product of soap depends on the type of fat used, alkali used, the pressure and temparature used, the perfumes added, the color added, the water content etc. Detergents also have such infulences, but some detergent have as many as 12 components like NSD, "builders", chemical bleach, anti-redeposition agents, optical brightners,"conditioners" perfumes, color etc
8. Liquid soap is drawn off and poured into giant mixing machines, called crutcher, wherein perfumes, germicides, colors, water softners are added.
9. The making of soap flakes begins with huge steel rollers that squeeze the soap from the crutcher and press into paper thin sheets, then to ribbons and dried with hot air. The ribbons are chopped up into tiny flakes.
10. Both shaving and glycerine soaps are made from fats with a minimum of unsaturated acids - stearine, tallow and coconut oil (in different combinations for either), saponified with caustic potash or potash-caustic soda mixture to promote easy lathering. In both glycerine remains as it is. The shaving soapare maintained in liquid-foamy state, while glycerine ones dry.
11. Not many; the most important one, is glycerine; used as a solvent, in medicine and of course, maximum use in explosives.
12. Hot liquid soap is piped into the top of a tower 100' high and then sprayed at high pressure and falls from the tower as fine mist. Hot air rises from the bottom of the tower to meet and dry the falling droplets. The net resul is fine grains of soap which falls to the bottom and is collected & packed


13. In 1930s, the continuous process of manufacturing soap was started, by which soap can be manufactured in 15 mts, against"days"of olden days. In the last 50 years, this has reached perfection, yielding to the demands of public. An average American uses 25 lbs of soap a year (and another 25lbs detergent)
14. USA produces most soaps and detergents (highest usage in the world) but England and Australia score good on exports due to good supply of"fats"
15. France; and their soaps are very costly too.
16. Conditioners are substances that help to produce a readily pourable and easily dissolvable product, without detracting from detergent action. Sodium silicate and sulphate mixture is one fo the best conditioners.
17. Deterents have as many as a dozen constituents, each with a specific action and not all of them are involved in detergent action. In addition to the surfactant, a detergent can have anti-corrosive agents, builders for the surfactants, conditioners, optical brighters, anti-redeposition agents, enzymes, lather booster, etc etc., depending of what primary use that particular detergent is going to be used. Colors and perfumes extra.
18. Detergents containing phosphates, when flushed down the sewer systems helped excessive growth of algae, which interfered with marine ecology by using up the oxygen in the water. Hence the phosphate-containg agents were banned.
19. Biggest ever recorded soap bubble, using a highly sophisticated surfactant is 18 inches in diameter.
20. It is 3(NaOCO)RR'R", where R,R',R" represent the CH radicals of the fats used.

## అమ్మే మనకు దైవం

కష్టమునక మోసేది కన్నతల్లిరా
ఆ తల్లి యొక్క ఋణం నీవు తీర్చవలెనురా
బాబూ తీర్చవలెనురా।
తాను తినక నీకు పెట్టి సంతసించురా
ఆ లా ఎవరు యీ లోకంలో ఉంటారురా
బాబూ తెలుసుకొనుమురా।
ఎన్ని జన్మలెత్తినా అమ్మ ఋణం తీరదురా
అందుకే ఈజన్మలో - సేవ చేయురా
బాబూ మరచిపోకురా।
మాటలను నేర్పినది - అమ్మేగదరా
మమతలను తెలిపినది - నీతల్లే గదరా
బాబూ అదే నిజమురా।
అడుగులను నేర్పినది - ఎవరో తెలుసురా
మంచితనం నేర్పినది - నీతల్లే గదరా
బాబూ సేవచేయురా।
పెంచిపెద్దచేసినది - ఎవరో తెలుసురా
ఆతల్లి నవ్వుముఖం చూసి మురిసిపొమ్మురా।
అమ్మమనసు మల్లెపూవు -ఒక్కటేనురా
అందులకే నీతల్లిని పూజించరా
బాబూ ఋణం తీర్చురా।
దైవమంటే ఎక్కడో లేదు లేదురా
అమ్మయే దైవమని - తలచి మొక్కురా
బాబూ అదే నిజమురా।

— కనకారావు సలాది
విశాఖపట్నం - ఆంధ్ర ప్రదేశ్

తెలుగు జ్యోతి చదవడం
తెలుగు కీర్తి నిలపడం।


and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**
1. Deposit can be kept in currency of your choice i.e. US \$, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**
1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

(*subject to RBI regulations)

For further details please contact:
Bank of Baroda
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

KAMALA ENTERPRISES
INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J. 08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- SAREES
- GROCERIES
- COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M
(201) 227-3564

## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM
19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ________________ LAST ________________ FIRST

SPOUSE: MR/MRS DR/MS ________________ LAST ________________ FIRST

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

ADDRESS: ________________ NO./STREET/APT.NO.
________________ CITY/STATE/ZIP CODE

PHONE: ________________

OCCUPATION: ____________ MEMBER'S ____________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)
DATE____________ SIGNATURE____________

==========================================

MEMBERSHIP: ( ) LIFE $125/YR ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR. ( ) STUDENT $10/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

------------------------------------------

APPLICATION FORM & CHECKS TO : TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. **Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.**

++++++++++++++++++++++++++++++++++++++++++

Change in Address:
Name:________________
Address:________________
City, State, Zip:________________

==========================================

# ONE·STOP·TRAVEL

**Travel is more than tickets—and we're more than an average agency—we're full service!**

- Business travel
- Complete vacation planning
- Cruise Specialists
- Club Med Experts
- Gift Cheques
- 1400 Offices* worldwide for your convenience and assurance
- American Express® Travelers Cheques

WORLDWIDE · CUSTOMER CARE

AMERICAN EXPRESS Travel Service

* Offices of American Express Travel Related Services Company, Inc., its affiliates and representatives.

*Shanthi Travel, Inc.*


194 DIAMOND BRIDGE AVE., POST OFFICE BOX 446,
HAWTHORNE, NEW JERSEY 07507
(201) 423-4444

Member ASTA American Society of Travel Agents

AMERICAN EXPRESS Travel Agency Representative

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**